# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 4, సంచిక 7 | జూన్, 2024 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6 | బహిరంగ వేదిక |
| 7-9 | ఆలంబన క్షేత్రం |
| 10-11 | ఏ.ఐ.ఎస్.కే.ఏ. |
| 12 | తెలంగాణ |
| 12 | ఇతర రాష్ట్రాలు |
| 13-16 | ఆంధ్ర ప్రదేశ్ |
| 17-18 | కలం స్నేహితులు |
| 19 | వివాహ వేదిక |
| 20 | శిష్టకరణ ఉద్యోగార్ధులు |
| 21 | ప్రతిభాస్థలి |
| 22 | ఆరోగ్యమస్తు |
| 22 | భువన కరణం |
| 23 | మీ మాట! |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక విశేషాలు |


## శిష్టకరణ సమాజ వినతి

ఎన్నికలలో గెలిచే, గెలిచిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్ధులకు వినమ్రపూర్వక విన్నపం. మా శిష్టకరణ సామాజికవర్గం వారి న్యాయమైన కోరికలను నెరవేర్చవలసినదిగా విజ్ఞప్తి.

1) చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న చిరకాల డిమాండ్ అయిన శిష్టకరణాలను ఓబిసి జాబితాలో చేర్చాలి అనే డిమాండ్ ను నెరవేర్చాలి.

2) తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో బిసి-డి లో ఉన్న శిష్టకరణాలను బిసి-ఏ లో చేర్చాలి.

3) శిష్టకరణాల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి లేదా నిరుద్యోగభృతి అందజేయాలి.

4) శిష్టకరణాలలో ఒంటరి మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ లను మంజూరు చేయాలి.

5) శిష్టకరణాలకు విశాఖపట్నం, హైదరాబాదు, విజయవాడ లాంటి నగరాలలో స్టూడెంట్స్ హాస్టల్ సదుపాయం, రీడింగ్ రూమ్ సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ నిర్మించి గ్రామీణప్రాంతాల పేద శిష్టకరణ విద్యార్ధులకు వసతి కల్పించాలి. నిజానికి ఈ డిమాండుగురించి అప్పటి యమ్.యల్.యే, ఇప్పటి గౌరవ రాజ్యసభ సభ్యులయిన శ్రీ గొల్ల బాబూరావుగారు హామీ ఇవ్వడంజరిగింది.

6) శిష్టకరణాలను వార్డు మెంబర్లుగా, కౌన్సిలర్ లుగా, కార్పొరేటర్లుగా, సర్పంచ్ ల పదవులకే పరిమితం చేయకుండా యమ్.యల్.సి, యమ్.యల్.యే పదవులుకూడా పార్టీలు కేటాయించాలి. శిష్టకరణాలను ఉద్యోగాలకే పరిమితం చేయకుండా రాజకీయంగా ఎదిగేటట్టు పార్టీలు ప్రోత్సహించాలి.

7) ఇళ్ళులేని శిష్టకరణ పేదలకు ఇళ్ళు మంజూరు చేయాలి.

8) ఒకే కుటుంబం నివసిస్తున్న కరణాలపేటకు ఒక కి.మీ. మాత్రమే ఉన్న దూరానికి పక్కా రోడ్ మంజూరుచేయాలి. వారికి వైద్య ఆరోగ్య సదుపాయాలు దగ్గరలోని దండులక్ష్మిపురంలో నన్నా అందేట్టుచేయాలి.

9) తీరప్రాంతాలు, గిరిజన ప్రాంతాలలో నివాసముంటున్న శిష్టకరణాలకు తగిన సహాయాన్ని అందించాలి.

10) ఏ వృత్తీ లేనందువలన చిరువ్యాపారాలు పెట్టుకోడానికి వడ్డీలేని ఋణాలు మంజూరు చేయాలి.

11) పేదరికంతో మధ్యలో చదువు మానేసిన శిష్టకరణ విద్యార్ధులను ఆదుకొని వారి చదువు పూర్తయేట్టు చేయాలి.

12) శిష్టకరణాల కోసం ప్రత్యేకంగా షాపింగు కాంప్లెక్స్ లు నిర్మించి తక్కువ అద్దెకు వారికి షాపులు కేటాయించాలి.

13) శిష్టకరణాలలో స్వస్థలం వదిలి బతుకు తెరువుకోసం వలసపోతున్న వారందరికి స్వస్థలంలోనే ఉపాధి కల్పించాలి. సాగుభూమి డి పట్టాలను అందించాలి. జాతీయ ఉపాధి పథకం కూలి చేసుకుంటున్న వారికి తగిన స్వయం ఉపాధి పథకాలూ కల్పించి వారి ఆర్ధికమూలాలను పట్టిష్టంచేసి వారికి బతుకు తెరువు కల్పించే దిశగా పాటుపడాలి.

శిష్టకరణాలు సంఘంలో గౌరవంగా బతికేటట్టు చూసే పార్టీలకే ఓటు వేసి గెలిపించాలని నిర్ణయం. దయచేసి పార్టీల అభ్యర్ధులు మా అభ్యర్ధనలను పట్టించుకుని సాయపడవలసినదిగా కోరుచున్నాము.

*- సదాశివుని లక్ష్మణ రావు మరియు*
*శిష్టకరణసామాజికవర్గ ప్రతినిధులు*

## కొన్ని అస్వీకారాలు


ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).


SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## భారత ఆహార సంస్థ సభ్యునిగా శ్రీ కృష్ణ రావు నియామకం




శ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు, ప్రెసిడెంట్, అఖిల భారత శిష్టకరణ సంఘం, మే 7 న భారత ఆహార సంస్థ ( ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) లో మెంబర్ ఆఫ్ ది కొన్సల్టేటివ్ కమిటీ ఫర్ ద స్టేట్ ఆఫ్ తెలంగాణ గా నామినేట్ అయినందుకు "లేఖ" అభినందనలు.

## శిష్టకరణ జర్నలిస్టుల డైరెక్టరీ 2024

శిష్టకరణాలలో ఎంతోమంది జర్నలిజం వృత్తిగా చేపట్టారు. ప్రతి క్షణం వార్తలు సేకరించి పత్రికలద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేస్తూ తమ విధులను నిర్వహిస్తున్నారు. కత్తిమీదసాము లాంటి పాత్రికేయవృత్తిలో అకుంఠితదీక్షతో రాణించగలుగుతున్నారు. విలేకరులగానూ, సబ్ ఎడిటర్లగానూ, ఎడిటర్లగానూ, ఛీఫ్ ఎడిటర్లగానూ, బ్యూరో ఛీఫ్ లగానూ, పత్రికాధిపతులగానూ మనవారు వారివారి పదవులు బాధ్యతతో నిర్వహిస్తున్నారు. అటువంటి జర్నలిస్టులందరికి ఈ పాత్రికేయదినోత్సవం (నారదజయంతి) నాడు 24-5-2024 నాడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాము.

అలాగే మన శిష్టకరణ జర్నలిస్టులు పత్రికాధిపతులుగా, ఎడిటర్లుగా వివిధ పాపులర్ పత్రికలు జయప్రదంగా నిర్వహించడం ముదావహం. ఉదా: విశ్వభారత్ , మార్నింగ్ రాగా, సత్యం సాయంకాలదినపత్రిక, శిష్టప్రతిభ, శిష్టకరణం లేఖ, స్మార్ట్ వైజాగ్, జయం, యువ, కిరణం మొదలైనవి నడుపుతున్నారు. అలాగే ప్రముఖ పత్రికలయిన సాక్షి, ఈనాడు, ఆంధ్రజ్యోతి, వార్త తదితర పత్రికలలో సేవలందిస్తున్నారు.

ఈ సందర్భంగా మన శిష్టకరణ జర్నలిస్టుల డైరెక్టరీ2024 తయారుచేసే ఉద్దేశంతో 18-5-2024 నాడు సమాచారమిచ్చి జర్నలిస్టులందరిని వివరాలు పంపమని అడిగాము (అయితే పంపడం ఇష్టంలేనివారు పంపక్కరలేదని వెసులుబాటు ఇచ్చాం). మా అంచనా ప్రకారం సుమారు 500మంది జర్నలిస్టులు పత్రికలలో జర్నలిస్టులుగా పనిచేస్తున్నారు. కానీ ఐదుగురుమాత్రమే వారి వివరాలు పంపారు. వారి వివరాలను ఈ పిడియఫ్ లో పొందుపరచడం జరిగినది. ఇంకను పంపించడానికి ఆసక్తి చూపేవారు వారి వివరాలు పంపినచో ఈ పిడియఫ్ లో యాడ్ చేయడంజరుగుతుంది.

వివరాలు దిగువతెలిపిన ఫార్మాట్ లో laxmanjula@yahoo.com నకు ఈమెయిల్ లో టైపుచేసిపంపగలరు.

1) జర్నలిస్టు పూర్తిపేరు:
2) తండ్రిపేరు:
3) ఊరు:
4) జర్నలిస్టుగా వృత్తిలోచేరినతేది:
5) జర్నలిస్టుగా ఇంతవరకు ఏఏ పత్రికలలోచేశారు:
6) స్వంతపత్రిక లేదా స్వంతటివిఛానెల్ లేదా స్వంత యూట్యూబ్ ఛానెల్ ఉన్నచో వాటివివరాలు..పత్రిక/ఛానెల్ పేరు, వివరాలు, ఎపుడు స్థాపించారు?
7) జర్నలిస్టుగా వివిధహోదాలు ఉపసంపాదకులు, సంపాదకులు, పత్రికయజమాని..ఎపుడుచేపట్టారు? ప్రస్తుతం ఉన్నహోదా?
8) మీ వాట్సాప్ మొబైల్ నెంబరు?
9) జర్నలిస్టు వృత్తిమీద మీ అభిప్రాయం(నాలుగైదు వాక్యాలలో)
10) మీ కలర్ ఫోటో జతచేయగలరు.

వివరాలు పంపించిన పాత్రికేయులందరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు. అభినందనలు.

- సదాశివుని లక్ష్మణరావు, విశాఖపట్నం, 24-5-2024

(శిష్టకరణం జర్నలిస్ట్స్ డైరీ 2024 పిడిఎఫ్ ఐక్యవేదిక వెబ్సైట్లో ఇక్కడ పొందుపరచబడినది: https://skiv.online/page.php?id=61 )

## వ్యాస రచన పోటి 2024 – ఫలితాలు

"శిష్టకరణాలు పూర్వపు ప్రాభవాన్ని కోల్పోవడానికి నిజమైన కారణాలు ఏమిటి? పునరుద్ధరణకు చేపట్టవలసినచర్యలు"

ఈ అంశంపై వ్యాసరచనపోటీ 15-03-2024 నాడు ప్రకటించాము. గడువుతేది 06-04-2024, 16-04-2024, చివరిగా 30-04-2024 వరకు పొడిగించడం జరిగినది. ఆ గడువు తేదీ లోగా పదిమంది రచయితలు వారి చక్కని వ్యాసాలు పంపించారు. వీటిని పరిశీలించిన న్యాయనిర్ణేతల నిర్ణయం ప్రకారం ఈ దిగువ తెలిపిన విజేతలను ప్రకటించుటకు సంతోషిస్తున్నాము. విజేతలకు అభినందనలు. నగదు బహుమతి వారి ఫోన్ పె లేదా గూగుల్ పే లో పంపించడం జరుగుతుంది. విజేతలకు మరియు పాల్గొన్న రచయితలందరికి డిజిటల్ ప్రశంసాపత్రం పంపించడం జరుగుతుంది.

ప్రథమ బహుమతి రూ 1116/- : శ్రీ ములగ రాధాకృష్ణ గారు, బొబ్బిలి

రెండవబహుమతి రూ 516/- : శ్రీ బలగ వెంకటరావు గారు, బొబ్బిలి

మూడవ బహుమతులు రూ 216/- చొ. మూడు : శ్రీ మునగవలస సత్యనారాయణ గారు, శ్రీకాకుళం; శ్రీ వి.యస్.ఆర్.యన్ ప్రసాద్ గారు, టెక్కలి; శ్రీ వీణం శ్రీనివాస్ గారు, పెడన.

ఈ పోటీకి వచ్చిన పదివ్యాసాలనూ పిడియఫ్ సంకలనంలో పొందుపరచడం జరిగినది.




పాల్గొన్నవారందరికి ధన్యవాదాలు. రచయితలందరూ వారి నాన్నగారిపేరు, తాత (నాన్నగారి నాన్న) గారిపేరు 9247783307 నకు తెలియజేయగలరు. ప్రశంసాపత్రంలో వారిపేర్లు పొందుపరచడం జరుగుతుంది.

శిష్టకరణ వ్యాసరచన పోటీ 2024 లో ప్రథమ బహుమతి పొందిన శ్రీ ములగ రాధాకృష్ణగారికి అభినందనలు తెలియజేస్తూ ప్రశంసాపత్రాన్ని పంపించడం జరిగినది.విజేతలందరికి, పాల్గొన్నవారికి ప్రశంసాపత్రాలు పంపించడం జరుగుతుంది. విజేతలలో నగదు బహుమతి ఇంతవరకు అందనివారు వారి ఫోన్ పే లేదా గూగుల్ పే తెలియజేసిన వెంటనే పంపించడం జరుగుతుంది.

- సదాశివుని లక్ష్మణరావువిశాఖపట్నం

### విజేత వ్యాఖ్యానము



శిష్ట కరణాల పూర్వ వైభవం కోల్పోవడానికి నిజమైన కారణాలు - పునరుద్ధరణకు చేపట్ట వలసిన చర్యలు అనే ఒక మంచి ఉపయోగ కరమైన అంశం మీద వ్యాసరచనకు పిలుపునివ్వడం ఆనందదాయకం. ముఖ్యంగా 1983లో పుట్టి గ్రామాల్లో పెరిగిన మా తరానికి దీనిమీద ఒక మంచి అవగాహన ఉంటుంది. అంతే కాకుండా మా తాత ముత్తాతలు, తండ్రిగారు కూడా గ్రామకరణాలుగా ఉండటం, మా ఐదుగురు తాతలు (నేను పుట్టేసరికి మా తాతగారు కాలం చేసినప్పటికీ మిగిలిన 4గురు తాతగార్లతో) పెద నాన్నలతో నాకు మంచి అనుబంధం కలిగి ఉండటం చేత మన పూర్వపు వైభవం గురించి తెలుసు. అలాగే అనుభవ పూర్వకంగా గ్రామంలో చాలా విషయాలు నేర్చుకున్నాను. అలాగే ఉద్యోగ వేటలో అనేక చేదు అంశాలు రుచి చూసాను. ఈ అనుభవాల క్రోడీకరణయే ఈ వ్యాసం. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ కులంలో మంచి స్నేహ పూర్వక వాతావరణం కల్పిస్తున్నందుకు, కుల అభ్యున్నతికి కృషి చేస్తున్నందుకు, గౌరవనీయులు శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారు మరియు ఇతర పెద్దలందరికి పేరు పేరునా కృతజ్ఞతలు. మీ ములగ రాధా కృష్ణ,

కరణాల ములగ, పార్వతీపురం మన్యం జిల్లా

ప్రస్తుత నివాసం: బొబ్బిలి.

# కీర్తి కిరీటాలు

## దాసరి ఫిల్మ్ అవార్డ్ అందుకున్న శ్రీ సత్యనారాయణ

దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు పుట్టిన రోజు పురస్కరించుకుని, ప్రముఖ సినీ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ఆధ్వర్యంలో, దాసరి ఫిల్మ్స్ అవార్డ్స్ ఫంక్షన్ హైదరాబాద్ ప్రసాద్ కలర్ ల్యాబ్ లో మే 1 తేదీన అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పాలకొల్లుకి చెందిన ప్రముఖ రంగస్థల నటుడు మానాపురం సత్యనారాయణకు దాసరి ఫిల్మ్ అవార్డ్, ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్ చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు కవిత, రోజా రమణి, జెడి చక్రవర్తి, మాదాల రవి, సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## డా. భీమారావుకు పురస్కారాలు

1) ఆసియా పసిఫిక్ ఇంజనీరింగ్ సంస్థల సమాఖ్య ఎఫ్.ఇ.ఐ.ఏ.పి ప్రదానం చేసే ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, ఈసారి శ్రీ రఘుపాత్రుని భీమారావు కు లభించింది. సమాఖ్య ప్రముఖుల చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.



2) 20/5/24న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్. భువనేశ్వర్ వారి 2024 ఎ.జి.ఎం.లో, ఐ.ఐ.ఎమ్ భువనేశ్వర్ చాప్టర్ అవార్డును మెటులర్జికల్ ఇంజనీరింగ్ మరియు మెటీరియల్ సైన్స్‌లో మౌలిక సహకారానికి గుర్తింపుగా అందించారు.



## యాప్ డెవలప్ మెంట్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్న రిషాలి




ఏప్రిల్ 24-27 మధ్య వాషింగ్టన్ లోని స్పోకేన్ లో జరిగిన వాషింగ్టన్ ఎఫ్.బి.ఎల్.ఏ స్టేట్ బిజినెస్ లీడర్ షిప్ కాన్ఫరెన్స్ 2024లో 'మొబైల్ యాప్ డెవలప్ మెంట్ ' ఛాంపియన్ షిప్ ను వాషింగ్టన్ లోని డువాల్ లోని సెడార్ క్రెస్ట్ హైస్కూల్ లో జూనియర్ గా పనిచేస్తున్న రిషాలి ఉరిటి గెలుచుకున్నారు. స్టూడెంట్ పోర్ట్ఫోలియో జనరేషన్ కోసం ఆమె ఆండ్రాయిడ్ యాప్ ను తయారు చేశారు, మరియు జూలై 2024 లో ఎఫ్.బి.ఎల్.ఏ నేషనల్స్ లో పాల్గొంటారు.

## శ్రీ రమేష్ కుమార్ కు ఎస్పీ స్మారక పురస్కారం

ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంథాలయంలో భూషణ్ బ్రదర్స్ కల్చరల్ ఆర్ట్స్ అసోసియేషన్ వార్షికోత్సవం సందర్భంగా, శిష్టకరణ గాయకుడు శ్రీ కొట్టక్కి రమేష్ కుమార్ పట్నాయక్‌కు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్మారక పురస్కారం, విజయ్ నిర్మాణ్ కంపెనీ అధినేత డాక్టర్ సూరపునేని విజయకుమార్ చేతుల మీదుగా అందించారు.




## లయన్ శివరామకృష్ణకు ప్రథమ బహుమతి

ఏప్రియల్ నెల 27,28 తేదీ విజయవాడలో ఇనా ఫంక్షన్ హాల్లో లయన్స్ మల్టిపుల్ కన్వెన్షన్ ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆరు లైన్స్ జిల్లాలు ఇందులో పాల్గొనిరి. అతిరథ మహారథులు మధ్య మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తదితరులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో తో జిల్లాల మధ్య షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. 316 B తరపున ఆడి రన్నర్స్ గా నిలిచారు. ఇందులో అనేక సేవాకార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అమలాపురం లైన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్ లయన్ బూరగాయల శివరామకృష్ణ ప్రథమ బహుమతి సాధించారు.




## లండన్ మ్యాగజిన్ లో 'కుప్పిలి' కవిత



లండన్‌కు చెందిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ఉగాది సందర్భంగా విడుదల చేసిన మా 'తెలుగు' 2024 వార్షిక సంచికలో కవి శ్రీ కుప్పి లి వెంకటరాజారావు రచించిన "తనివి తీరని తావి - తెలుగు" కవితకు స్థానం లభించింది.

ఈ మేరకు లండన్ మేగజైన్ సంపాదకులు నెల్లుట్ల సునీత మెయిల్ ద్వారా రాజారావుకు సమాచారం పంపారు. భారతరత్న పి.వి.నరసింహారావు ముఖచిత్రంతో విడుదలైన ఈ సంచికను ఆస్కార్ అవార్డు గ్రహీత తెలుగు సినీ గేయ రచయిత చంద్రబోస్ ఆవిష్కరించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన కవితల్లో రాజారావు కవితకు స్థానం లభించడం విశేషం. మార్చి నెలలో కవితలకు ఆహ్వానం పలక గా కుప్పిలి వెంకట రాజారావు మాస్టారు రచించిన కవితను ఆన్‌లైన్ ద్వారా పంపించారు. మేగజైన్‌లో కవిత ప్రచురణ కావడంతో అక్కడి తెలుగువారి ఆదరణ పొంది, దీంతో మేగజైన్ ఎడిటర్ నెల్లుట్ల సునీత నుంచి రాజారావుకు అభినందనలు అందాయి.

# కీర్తి కిరీటాలు

## శ్రీమతి సుజాతకు డాక్టరేట్ ప్రదానం



శ్రీమతి సుజాత బలివాడకు వరల్డ్ పీస్ ఆఫ్ యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ వారి సామాజిక సేవలో డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆమె మానవ హక్కుల కార్యదర్శి మరియు శ్రీ బలివాడ వెంకటరావు సతీమణి.

## గౌరవ డాక్టరేట్ పొందిన శ్రీ మూర్తి



బొబ్బిలి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన ప్రముఖ కవి రచయిత, విశ్లేషకులు, విమర్శకులు, కళా రత్న, సేవారత్న, తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక అధ్యక్షులు పి.ఆర్.ఎస్.ఎస్.ఎన్ మూర్తికి విశాఖపట్నం లో గౌరవ డాక్టర్ తో సత్కరించి సాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.

గాడ్ సన్ హోలీ స్పిరిట్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో, ఆర్చిబిషప్ చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.వి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ డా. కె మరియా కుమార్, డా ఏసుదాసు డా బి.ఎస్ రావు ఈ సత్కారం చేసారు. డాక్టర్ మూర్తి మాట్లాడుతూ ఈ గౌరవడాక్టరేట్ రావడం చాలా ఆనందదాయకంగా ఉందని తెలిపారు. కిలపర్తి దాలినాయుడు మాస్టారు, మీసాల చిన్న గౌరీ నాయుడు, డా మోటూరి నారాయణరావు, డాక్టర్ బి రమాదేవి, డాక్టర్ నవనీత రవీందర్, డాక్టర్ బేత శారదా దేవి, డాక్టర్ బాలచంద్ర సాదీ, డా చొప్పుదండి రాధ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ గౌరవ రాజు సతీష్ కుమార్, యామిని కొల్లూరు, ముత్తుకూరు రంగారావు తదితరులు అభినందించారు.

## చి. నేత్ర నృత్య ప్రదర్శనకి ప్రశంస

9-5-2024 నాడు శ్రీకాకుళం పట్టణంలోని బాపూజీ కళామందిర్ లో జరిగిన నృత్య ప్రదర్శనలో ప్రతిభను కనబరిచిన శిష్టకరణ విద్యార్ధిని చి. కుప్పన్నగారి నేత్ర (డాటరాఫ్ శ్రీ కుప్పన్నగారి శివ) కి ప్రశంసాపత్రం అందజేసి సత్కరించిన నిర్వాహకులు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.




## ఎస్.ఈ.సీ రైల్వేలో డీ.డీ.సీ.వో గా శ్రీ రమేశ్ నియామకం

మహారాష్ట్రలోని నాగ్ పూర్ లోని శిష్టకరణం అసోసియేషన్ కార్యదర్శి శ్రీ రమేష్ పట్నాయక్ ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే, నాగ్ పూర్ డివిజన్ డిప్యూటీ డివిజనల్ కో-ఆర్డినేటర్ గా నియమించారు. భారత రైల్వే ప్రభుత్వ జాతీయ సమాఖ్య పరిధిలోకి వచ్చే హెడ్ క్వార్టర్స్ బిలాస్ పూర్ జోనల్ ప్రెసిడెంట్ ఆయనను



## పోలీస్ వాలంటీర్ గా చి. నిహారిక

రాజానగరానికి చెందిన శ్రీ డబ్బీరు జానకిరామ్ కుమార్తె చి. డబ్బీరు నిహారిక ఇటీవల ఏపీ రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటుకు జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎన్.ఎస్.ఎస్ కేటగిరీ కింద స్వచ్ఛంద సేవ లో పాల్గొనింది.



## జనరల్ మేనేజర్ గా శ్రీ వెంకట్రావు పదోన్నతి

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ నాగ్ పూర్ అదనపు జనరల్ మేనేజర్ నుంచి జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందిన శ్రీ బలివాడ వెంకట్రావు, ఐ.ఓ.ఎఫ్.ఎస్ కు అభినందనలు తెలుపుదాం. యూ.పీ.ఎస్.సి 2000 బ్యాచ్ కు చెందిన ఆయన నాగ్ పూర్ శిష్టకరణం అసోసియేషన్ సభ్యులు.



## మిస్ ఇండియా ప్రీ-టీన్ పోటీ విజేత గా చి. ప్రీతి

కేరళలో ఇటీవల జరిగిన మిస్ ఇండియా ప్రీ,- టీన్ పోటీల్లో గజపతి నగరానికి చెందిన గర్భం ప్రీతి పట్నాయక్ విజేతగా నిలిచారు. టాలెంట్, డ్రెస్సింగ్, నృత్యం విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆమె ఒక్కరే హాజరయ్యారు ఆగస్టులో థాయిలాండ్ లో జరిగే విశ్వసుందరి పోటీలకు హాజరుకానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈమె xతల్లిదండ్రులు శ్రీమతి అనిత, శ్రీ ప్రసాద్ పట్నాయకులు విశాఖలో ఉంటున్నారు తాత శ్రీ లక్ష్మీపతి, అమ్మమ్మ శ్రీమతి జగదాంబ గజపతినగరంలో నివసిస్తున్నారు.



# సంపాదకీయం

## ఎన్నికలు... ఎన్ని... కలలు

అఖిల శిష్టకరణ బంధువులకు లేఖ హృదయపూర్వక నమస్సుమాంజలి.

మే నెల మొదటి పది రోజులు ఎన్నికల హడావుడి తో గడిచిపోయింది. తరువాత గెలుపు ఓటమిల బేరీజు వేసుకుంటూ నేతలు ఉన్నారు. ఈ సారి ఎలక్షన్స్ లో మన వాళ్ళందరూ చాలావరకు వివిధ పార్టీలలో పాల్గొని రాజకీయంగా ఉత్తేజం చూపించారు. రాజకీయ చైతన్యం మునపటి కంటే పెరిగింది. ఇది ఒక శుభ పరిణామం.

ఇప్పటికీ ఎన్నికల ఫలితాలు ఇంకా రెండు రోజుల్లో వస్తాయి. ఎక్కడో ఒక దగ్గర బంధుత్వం ఉంటుంది కాబట్టి ఎవరు ఏ పార్టీలో ఉన్నా ఎక్కడైనా కలవాల్సి వస్తుంది. అందువలన అందరూ ఒకరికొకరు గౌరవించుకుంటూ రాజకీయాలకు అతీతముగా స్నేహపూర్వకంగా ఉండి, పరస్పర సహకారం అందించుకుంటూ, కుల అభ్యున్నతి కి పాటుపడతారని ఆశిద్దాము.

ఇది ప్రజా తీర్పు. ఎవరికి ప్రజలు అధికారం పగ్గాలు చేతికిస్తే వారిని గౌరవించడం మన విధి.

మన కవర్ స్టోరీ లో రాసినట్టుగా అధికారంలోకి ఏ పార్టీ వచ్చిన, కొత్త కార్పొరేషన్ ఏర్పడి, మన కులముకు కావలసిన అభివృద్ధి పనులు చేస్తారని ఆశిద్దాం.

ముఖ్యంగా విద్యార్థులకు ఉన్నతవిద్య , ఉద్యోగ అవకాశాలు, వ్యాపార రుణాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలు, అర్హులైనవారికి వచ్చేటట్టు ప్రణాళికలు చేస్తే కుటుంబాలు ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకొని సమాజం లో గుర్తింపు తెచ్చుకుంటారు. ఈ బాధ్యత కొత్త ప్రభుత్వం లో మనవారు తీసుకుంటే బాగుంటాది.

ఈ నెలలో మరో ముఖ్య ఈవెంట్- "సేవ"కి కొత్త నిర్వచనం చెప్పిన శ్రీ పక్కి ఉమామహేశ్వరరావు ఫౌండర్ గా శిష్టకరణం హెల్పింగ్ హాండ్స్ 25 వ ఈవెంట్ విజయవంతముగా ముగించారు. మన కులం లో కొత్త ఒరవడి, కొత్త సంప్రదాయాన్ని సృష్టించి, ఎందరో కుటుంబాల్లో వెలుగును నింపే కాన్సెప్ట్ తీసుకువచ్చిన శ్రీ ఉమామేశ్వర్ కు "లేఖ" అభినందనలు.

ఇదే బాట లో హెల్పింగ్ హాండ్స్ నుండి వచ్చిన శిష్టకరణం లిఫ్టింగ్ హాండ్స్ శ్రీమతి సంజుక్తా ప్రసాద్, శ్రీ త్యాడ ప్రసాద కూడా నడుస్తూ మరిన్ని కుటుంబాలకి సహాయం అందిస్తున్నారు. ప్రస్తుతం వీరిది 12 వ ఈవెంట్ చేస్తున్నారు .

పోతే ఈ రెండు క్రేడిబులిటీ, కాన్సెప్ట్ దెబ్బ తినకుండా, ఏ గ్రూప్ లకి లొంగకుండా న్యూట్రల్ గా ఉంటూ, ముందు ముందు మరిన్ని కుటుంబాలకు చేయుత అంద చేస్తారని ఆశిద్దాం.

"సర్వ శిష్టకరణ జన సుఖినోభవంతు"

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*
*ప్రధాన సంపాదకులు*

# ముఖాముఖీ

## విజయానికి దృఢ సంకల్పం తప్పనిసరి



*అప్పట్లో ఆడపిల్లల చదువు తక్కువ. మన శిష్టకరణం సంఘంలో గోషా ఆచరణలో ఉండేది. సరోజినీ నాయుడు గ్రాడ్యుయేట్‌గా తెలుగు పాఠ్యపుస్తకంలోని వాక్యాన్ని చదువుతున్నప్పుడు, ఆ సందేశం ఆమె హృదయంలో లోతుగా పాతుకుపోయింది. గ్రాడ్యుయేషన్ అంటే ఏమిటో ఆమెకు తెలియదు, కానీ ఆమె కోరిక ఆమెతో పాటు పెరిగింది. ఆమె తన కలను సాకారం చేసుకుంది. లేఖ **శ్రీమతి రాయగడ రాజేశ్వరి పట్నాయక్** గురించి మాట్లాడుతోంది. మనం ఆమెతో మాట్లాడదాం.*

| | |
|---|---|
| **తండ్రి** | : దివంగత రాయగడ ఆదినారాయణ |
| **తల్లి** | : దివంగత విజయలక్ష్మి |
| **భర్త** | : కుప్పిలి రామారావు |
| **కుమారులు** | : 03 (ముగ్గురు) |
| **స్వస్థలం** | : అరకితోట |
| **స్థిరపడిన ప్రదేశం** | : బాబా మెట్ట, విజయనగరం |

**దయచేసి మీ తల్లిదండ్రుల గురించి చెప్పండి**

మా నాన్న గ్రామ కరణం. నా చిన్నతనంలోనే చనిపోయారు. నా తల్లి గృహిణి. మా అమ్మ భగవద్గీతతో పాటు మహత్యం కంఠస్థం చేసింది. మంత్రపుష్పం, రుక్మిణీ కళ్యాణం, గజేంద్రమోక్షం, నలదమయంతి చరిత్ర, శతకాల్లోని కొన్ని పద్యాలు మా అమ్మ కంఠస్థం చేసి, తెల్లవారుజామున పుస్తకంలోకి చూడకుండానే మేలుకొలుపుగా ఇవన్నీ పాడేవారు.

ఊరిలో ఆడవాళ్ళకు ఏ అవసరం వచ్చినా పట్నాయరాలమ్మ అంటూ వచ్చి అమ్మ సలహాలు తీసుకునేవారు .ఆమె వంటగది చిట్కాలతో పిల్లల చిన్న చిన్న వ్యాధులను నయం చేసేది. ఇంట్లో పొయ్యి వేసుకోవాలన్నా ,అమ్మాయికి అత్తవారింటికి పంపించాలన్నా ,కోడల్ని ఇంటికి తీసుకు రావాలన్నా , అక్షరాభ్యాసం, మరియు ప్రతిదానికీ ముహూర్తం అడిగే వారు.

**మీ కెరీర్ గురించి మాతో పంచుకోండి.**

మా అన్నయ్య వల్ల నేను బీఎస్సీ మరియు B.Ed. బి.ఎడ్. చదవగలిగాను. తర్వాత విజయనగరంలో ఇంగ్లీషు మీడియం స్కూల్లో ఉద్యోగం వచ్చింది. నేను లైఫ్ సైన్సెస్ టీచర్‌ని, చివరకు సాలూరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పదవీ విరమణ పొందాను మరియు 58 సంవత్సరాలు నిండిన తర్వాత 2007లో అక్కడే పదవీ విరమణ పొందాను.

**మీ సామాజిక కార్యకలాపాల గురించి ఏమిటి?**

చిన్నప్పటి నుంచి టీచర్‌గా పనిచేసి మంచి విద్యార్థులను తయారు చేయాలనేది నా కోరిక. నా గ్రాడ్యుయేషన్ తర్వాత, నేను స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ కార్యాలయంలో శాశ్వత ఉద్యోగం పొందాను. కానీ అది వదిలేసి బి.ఎడ్ లో చేరాను. శిక్షణ పొంది ఉపాధ్యాయురాలు అయ్యాను .నేను మన కుల విద్యార్థులతో సహా పేద విద్యార్థులకు యూనిఫాంలు, నోట్ పుస్తకాలు మరియు 10వ తరగతి విద్యార్థులకు ఫీజులు చెల్లించడం ద్వారా సహాయం చేసాను.

నా రిటైర్మెంట్ తర్వాత కూరాకుల కులానికి చెందిన 20 మంది పెద్దలకు పలకలు, పుస్తకాలు అందించి 2 సంవత్సరాల పాటు రాత్రింబవళ్లు నేర్పించాను. వారిని త్రినాధ వ్రతకల్పం చదివేలా చేయడంలో నేను విజయం సాధించాను.

మా గ్రామమైన అరికతోటలో నేను కొద్దిపాటి భూమి మరియు డబ్బును విరాళంగా ఇచ్చి మరొక మేడమ్ మరియు మరికొంతమంది సహాయంతో శ్రీ సత్యసాయి భజన మండలిని నిర్మించాను. ఈ రోజు కూడా నేను బాబా గారి పుట్టినరోజు నాడు అక్కడికి వెళ్లి 100 దుప్పట్లు పంచి, అన్నసంతర్పణ చేస్తాను.

**దయచేసి మన సంఘానికి మీ సందేశం.**

మనవారికి ఏ రంగంలోనైనా రాణించగల తెలివి ,ధైర్యం , సాహసం ,ఓపిక ,కష్టపడే తత్వం ఉంది .దానిని పెద్దలు పిల్లలకు తెలియజేస్తూ ఆసక్తిని కలిగించాలి.

**లేఖపై మీ వ్యాఖ్యలు.**

లేఖను స్థాపించిన అడ్మిన్ బృందం అందరికీ , ముఖ్యంగా శ్రీ జె.వి.ఎస్ చంద్రబాబు గారికి అభినందన నమస్కారాలు .మీరు కళామ్మతల్లికి మరియు మన కమ్యూనిటీకి చేస్తున్న సేవ నిజంగా అద్వితీయమైనది . లేఖలో చోటు దొరకడం ఆనందంగా ఉంది.

***విజయానికి దృఢ సంకల్పం తప్పనిసరని శ్రీమతి రాజేశ్వరి గారి మాటలు నిరూపించాయి. ఆమె 70 ఏళ్ల వయసులో కూడా సామాజిక సేవ చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆమె ఐకాన్‌గా నిలుస్తుంది. భవిష్యత్ ప్రయత్నాలకు లేఖ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తుంది.***

- ముఖాముఖి - కొండవలస శ్రీనివాస రావు, రాయ్ పూర్
- సేకరణ - జే. వి. చంద్రబాబు
- సంకలనం - మంత్రి నరసింహారావు

# బహిరంగ వేదిక

## 'సిరి' లేని 'వెన్నెల'..!- మానాపురం రాజా చంద్రశేఖర్

అరే...
పాటకి మారణమా!

పల్లవి చరణాలతో
కరచాలనం చేస్తుంటే

ఆ కవి గొంతు
ఎలా మూగబోతుంది?

దేహం భౌతికంగా దూరమైనా
పాట చిరంజీవి కదా!

వెన్నెలతో మొదలుపెట్టిన
'సిరివెన్నెల' పదాల పరవళ్ళు..

'ఔరా అమ్మకు చెల్ల'నిపించినా
'విధాత తలపున ప్రభవించి'నా
'సిగ్గులేని సమాజాన్ని నిగ్గదీసి'నా
'అందెల రవమిది పదములదా' అన్నా
'చక్రవర్తికి వీధి బిచ్చగత్తెకి' సామ్యం తెలిపినా
'ఎప్పుడూ ఒప్పుకోవద్దురా ఓటమి' అని నినదించినా
'అనగనగా ఆకాశం వుంద'ని వర్ణించినా
'నమ్మకు నమ్మకు ఈ రేయి'నంటూ
అపనమ్మకాన్ని కూడగట్టినా
'ఆకాశంలో ఆశల హరివిల్ల'ని ఆశాజనకమై మెరిసినా
'ఏ శ్వాసలో చేరితే గాలి గాంధర్వమౌతున్నదో '
అని విడమర్చి చెప్పినా'
'తరలిరాదా తనే వసంతం'మంటూ ఆలపించినా
'జగమంత కుటుంబం నాద'ని
విశ్వమానవ ఏకత్వాన్ని ప్రతిబింబించినా

ఆ కలం చూపు
ఎప్పటికీ
కాలం కంఠంపైనే!

ఆ గళం నిట్టూర్పు
కోటి స్వరాల జీవన తాత్త్విక
రాగ ప్రవాహంపైనే!

ఇలా
ఎన్నున్నా...

'సిరి'లేని ఈ 'వెన్నెల'
'సీతా రామశాస్త్రి' లోకంలో

పాట గొంతుకు పదాలు కరువై
అచ్చ తెలుగు
గ్రాంథిక భాష శ్వాసలేక
శ్రోతల ప్రపంచం మూగబోయింది!

( సీతారామశాస్త్రి జయంతి సందర్భంగా..!

## విదుర నీతులు

మనిషికి మనసును అదుపులో ఉంచుకోవడం చాలా కష్టం. ఉంచుకోగలిగితే చాలా అదృష్టం. లేకపోతే రక రకాల ఆలోచనలతో అదే మనకు ప్రధాన శత్రువుగా మారుతుంది. జీవితం కష్టాల బాటలో పడుతుంది. మన గుణం, మన వ్యక్తిత్వం, మన ప్రవర్తన మొత్తం మారిపోతుంది. అన్యాయంగా అక్రమంగా సంపాదించే దిశలో జీవితం పయనిస్తుంది. అన్యాయంగా సంపాదించిన వాళ్ళు దాచుకొని తినగలరు కానీ దర్జాగా బ్రతకలేరు. అదే కష్టపడి సంపాదించుకున్న వాళ్ళు దాచుకోడానికి లేకపోయినా, నలుగురికీ ఆదర్శంగా బ్రతకగలరు. ఆ ఆలోచన మనసులోకి వస్తే ఎంతో ప్రశాంతంగా ఉంటుంది.

కనిపించే దానిని చూడడానికి కళ్ళు ఉంటే చాలు కానీ కనిపించని వాటిని చూడాలంటే వివేకం కావాలి. అలాగే గొప్పలు చెప్పుకోడానికి గొప్పగా చెప్పుకోడానికి చాలా తేడా ఉంటుంది. మనం చేసిన పనులు మనమే చెప్పుకుంటే గొప్పలు చెప్పుకోవడం అంటారు. అదే మనం చేసే పనిని పదిమంది మెచ్చుకుంటే గొప్పగా చెప్పుకోవడం అంటారు. ఏదైనా మనం చేసే పనులు, ఆడే మాటలు, ప్రవర్తన బట్టి మన గుణం నిర్ణయించబడుతుంది.

బియ్యపు గింజలు... పాలు, చక్కెర / బెల్లం కలిపి ఉడికిస్తే పాయసం అవుతుంది, ఎసరులో వేసి ఉడికిస్తే అన్నం అవుతుంది, పసుపుతో కలిస్తే అక్షింతలు అవుతుంది, బొగ్గుతో కలిస్తే చేతబడి అవుతుంది. మనం కూడా అంతే... నలుగురిలో మన ప్రవర్తన బట్టి మన గుణం నిర్ణయించబడుతుంది. మాటలెన్ని చెప్పినా, ప్రవర్తన నిజం చెబుతుంది. డబ్బు ఆస్తులను సంపాదించి పెడుతుంది కానీ మంచితనం సంపాదించి పెడుతుంది. ఇదే జీవిత సత్యం.

సర్వే జనా సుఖినోభవంతు

డా.డబ్బీరు.శ్రీకాంత్ (సహజ కవి)

## ప్రపంచ నవ్వుల దినోత్సవంసందర్భముగా...



నవ్వడం ఒక భోగం
నవ్వించడం ఒక యోగం
నవ్వలేకపోవడం ఒక రోగం

పిల్లవాడు పుట్టాక మనం నేర్పే తొలి విద్య నవ్వడమే. పైగా టీ టీ.. చీ చీ.. అంటూ బుగ్గలు పూనికేస్తాము. చిటికేసి వేస్తాము. పిల్లాడిని పకపక నవ్విస్తాం. నవ్వించి వేళ్ళకణపులు టకటకమనేలా ఇలా మెటికలు విరిచేస్తాము.

పెద్దయ్యక కూడా ఎవరైనా తెలిసినవారు ఎదురైనప్పుడు పలకరించేది నవ్వుతూనే. తెలియని వారిని పరిచయం చేసుకునేది చిరునవ్వుతోనే. వీరికి చిరునవ్వు గాని అది ఆ చిరకాలం అక్షయంగా కొనసాగాలని కోరుకునే నవ్వు.

ఆ నవ్వులోనూ ఎన్నో రకాలు... ముసి ముసి నవ్వు, మురిపెపు నువ్వు, మంచి నవ్వు, మందహాసం నవ్వు, వెటకార నవ్వు, అట్టహాసం నవ్వు, వికటపు నవ్వు... ఇలా ఎన్నో ఉన్నా, ప్రస్తుతం అన్ని రకాల నవ్వులు తగ్గిపోతులను ఆందోళన కలిగిస్తుంది. ఆరోగ్యానికి హ్యామర్ చేసే మేలు గురించి బైబిల్ లో ఉంది. సంతోషం గల మనసు ఆరోగ్య కారణం. నిలిగిన మనసు ఎముకలు ఎండిపోయేలా చేస్తుందంటూ ప్రవచిస్తుంది. సాక్షాత్ బైబిలే అంతటి మాట చెప్పాక మనిషి అన్నవాడు నమ్మకపోతే ఎలా? నవ్వుతూ ఉండకపోతే ఎలా?

భగవంతునికి భక్తునికి అనుసంధానమైనది అగరబత్తి.

అలాగే ఆరోగ్యానికి మనిషికి అనుసంధానం ఇస్తుంది నవ్వు.

రచన – పి.ఆర్.ఎస్.ఎస్.ఎన్ మూర్తి

## ఇదే జీవిత సత్యం

మనిషికి మనసును అదుపులో ఉంచుకోవడం చాలా కష్టం. ఉంచుకోగలిగితే చాలా అదృష్టం. లేకపోతే రక రకాల ఆలోచనలతో అదే మనకు ప్రధాన శత్రువుగా మారుతుంది. జీవితం కష్టాల బాటలో పడుతుంది. మన గుణం, మన వ్యక్తిత్వం, మన ప్రవర్తన మొత్తం మారిపోతుంది. అన్యాయంగా అక్రమంగా సంపాదించే దిశలో జీవితం పయనిస్తుంది. అన్యాయంగా సంపాదించిన వాళ్ళు దాచుకొని తినగలరు కానీ దర్జాగా బ్రతకలేరు. అదే కష్టపడి సంపాదించుకున్న వాళ్ళు దాచుకోడానికి లేకపోయినా, నలుగురికీ ఆదర్శంగా బ్రతకగలరు. ఆ ఆలోచన మనసులోకి వస్తే ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. కనిపించే దానిని చూడడానికి కళ్ళు ఉంటే చాలు, కానీ కనిపించని వాటిని చూడాలంటే వివేకం కావాలి. అలాగే గొప్పలు చెప్పుకోడానికి, గొప్పగా చెప్పుకోడానికి చాలా తేడా ఉంటుంది. మనం చేసిన పనులు మనమే చెప్పుకుంటే గొప్పలు చెప్పుకోవడం అంటారు. అదే మనం చేసే పనిని పదిమంది మెచ్చుకుంటే గొప్పగా చెప్పుకోవడం అంటారు. ఏదైనా మనం చేసే పనులు, ఆడే మాటలు, ప్రవర్తన బట్టి మన గుణం నిర్ణయించబడుతుంది. బియ్యపు గింజలు... పాలు, చక్కెర / బెల్లం కలిపి ఉడికిస్తే పాయసం అవుతుంది, ఎసరులో వేసి ఉడికిస్తే అన్నం అవుతుంది, పసుపుతో కలిస్తే అక్షింతలు అవుతుంది, బొగ్గుతో కలిస్తే చేతబడి అవుతుంది. మనం కూడా అంతే. నలుగురిలో మన ప్రవర్తన బట్టి మన గుణం నిర్ణయించబడుతుంది. మాటలెన్ని చెప్పినా, ప్రవర్తన నిజం చెబుతుంది. డబ్బు ఆస్తులను సంపాదించి పెడుతుంది, కానీ మంచితనం మనుషుల్ని సంపాదించి పెడుతుంది. ఇదే జీవిత సత్యం.

సర్వే జనా సుఖినోభవంతు. శుభోదయం.

- డా. డబ్బీరు శ్రీకాంత్ (సహజ కవి)

# ఆలంబన క్షేత్రం

## డా.కనకరాజు అరికతోట విరాళాలు –మే '24

1. శ్రీ సత్యసాయి పెద్దమందిరం, శ్రీకాకుళం కరెంటు కోత సమయంలో లైటింగ్ కోసం ఇన్వర్టర్ లేదు. వేసవిలో కరెంటు పోవడం, కరెంట్ చెడిపోవడం వల్ల భజన సమయంలో అంతరాయం కలగకుండా కొత్త ఇన్వర్టర్ కొనుగోలు కోసం ప్రొఫెసర్ అరికతోట కనకరాజు మరియు శ్రీమతి ఉమ రూ. 10,000/- నాగభూషణ్ మాస్టర్, ఆధ్యాత్మిక సమన్వయకర్త మరియు మురళీకృష్ణ, సాయిమందిరం కన్వీనర్ కు అందజేశారు.
2. శ్రీకాకుళంళం రూరల్ మండలం సిద్దిపేట ఎంపీపీ స్కూల్ ప్రహరీ గోడ కొరకు విద్యార్థుల సౌకర్య అర్థం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 5000/- ఆర్థిక సాయం చేశారు
3. ఇంజనీరింగ్ చదువుతున్న చి. కనుక మహాలక్ష్మి విద్యార్థినికి శ్రీ కనకరాజు గారు రూ. 5000/- సహాయం అందించారు.
4. డా. కనకరాజు రోజూ గో సేవ.
5. డా. ఆరికతోట. కనకరాజు మరియు ఉమా Rtd. శ్రీకాకుళం డిటిలోని 10వ మరియు ఇంటర్ విద్యార్థులకు ప్రొఫెసర్ ప్రతిభా పురస్కారాలు నిర్వహించారు. ఏప్రిల్ 24లో ఉత్తీర్ణత సాధించి 90% కంటే ఎక్కువ మార్కులు సాధించారు. ఇంటర్‌లో 14 మంది విద్యార్థులు, 10వ తరగతిలో 9 మంది విద్యార్థులు మొత్తం 24 మంది విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు పురస్కారానికి హాజరయ్యారు. శ్రీకాకుళంలోని మహాలక్ష్మీనగర్‌లోని శిష్టకరణం కమ్యూనిటీ భవన్‌లో తొలిసారిగా ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు కులపెద్దలు బెహరా రామచంద్రరావు (అధ్యక్షుడు), ఆర్‌వి శర్మ (కార్యదర్శి), డబ్బిరు శ్రీనివాసరావు (వాసు), బలివాడ మల్లీశ్వరరావు, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, ఎస్.సంజీవరావు, పట్నాయకుని మధు తదితరులు అందజేశారు. ప్రతి విద్యార్థికి రూ. 1000 నగదు బహుమతి, మెడల్ మరియు ముమెంటో అందించారు. మెమెంటోలను పట్నాయకుని మధు, సత్యసాయి ఇన్‌స్టిట్యూట్, APHB కాలనీ(కొత్తది) అందించారు. విద్యార్థులను ఉద్దేశించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను వక్తలు సూచించారు. ఇంటర్‌లో కరకవలస కౌశిక్ MPC గ్రూప్‌లో 1000కి 986 మార్కులు సా-JVCధించాడు. 10వ తరగతిలో వాండ్రంగి సుచిర్ సాయి 600కి 585 మార్కులు సాధించాడు. టీ విరామం, కృతజ్ఞతలు



1




2

3



4





5

## వెల్లంకి గ్రామ పంచాయితీ లో విద్యార్థులకు పురస్కారాలు

వెల్లంకి గ్రామ పంచాయతీలో ఉన్న నాలుగు గ్రామలు, అనగా వెల్లంకి, బొడ్డపాలెం, గారిపేట, వెల్లంకి -2 గ్రామంలో 10వ తరగతి లో 500 మార్కులు పైన, ఇంటర్ మీడియట్ లో 900 మార్కులు పైన తెచ్చుకున్న విద్యార్థులకు ది బెస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 5-5-2024 నాడు జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్, మెమంటోస్, వాళ్ల తల్లిదండ్రులుకి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు శ్రీ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ పాల్గొని, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## రక్తదాన శిబిరంతో ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం

21/5/24 యాంటీ టెర్రరిజం డే మరియు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా విజయనగరం పట్టణంలో ఉన్న అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ మరియు మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా, విజయనగరం రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో, రోటరీ బ్లడ్ బ్యాంకులో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన అనంతరం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ అయిన డాక్టర్. ఐ. కృష్ణశాంతి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలో వివిధ ప్రాంతాలలో ఉన్న రక్తదాతలు విశేషంగా స్పందించి, రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వాళ్ళు శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులు శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ 59వ సారి రక్తం దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులు & ఫౌండర్ త్యాడ ప్రసాద్ పట్నాయక్ మరియు రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్ సెక్రటరీ రవి.కే. మండా గారు, రొటీరియన్స్ డాక్టర్ బి. రాధిక రాణి గారు, డి. నారాయణమూర్తి గారు తదితరులు పాల్గొన్నారు.



# ఆలంబన క్షేత్రం

## హిరమండలం శిష్టకరణ సంఘ ఔదార్యం

పెద్ద కోరాడ వీధికి చెందిన మునగవలస తిరుపతి రావు గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి హిరమండలం శిష్టకరణ సంఘం సభ్యులు రూ. 5,000/- ఆర్థికసాయం అందజేశారు. గతంలో ఆయనకు మూడు వేల రూపాయలు సహాయం అందించిన సంగతి తెలిసిందే! ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అల్లెన సురేష్, సభ్యులు డబ్బీరు కృష్ణ రావు, బెహరా శ్రీనివాసరావు, కోడూరు వంశీ, చౌదరి చైతన్య, ఉరిటి జయకృష్ణ ఉన్నారు.



## 'మనవాళ్ళకు మన సాయం' ఆర్థిక చేయూత

పార్వతీపురం మండలానికి దగ్గర పెదమరికి గ్రామంలో చిన్న టిఫిన్ బండి నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న పాలతేరు భుజంగరావు ఇటీవల అస్వస్థతతో మరణించారు. ఇతనికి ఇంటర్మీడియట్ చదువుతున్న ఒక కుమార్తె, పదవ తరగతి చదువుతున్న ఒక కుమారుడు వున్నారు. ఇంటికి పెద్దదిక్కుగా వున్న తండ్రి ఆకస్మికంగా మరణించడంతో కుమార్తె రోహిణి తీవ్రంగా కలతచెంది తాను కూడా మరణించింది. కేవలం పదిహేను రోజుల వ్యవధిలో భర్తనూ, కుమార్తెనూ పోగొట్టుకున్న పాలతేరు ఉషారాణి కుటుంబానికి పార్వతీపురం శిష్టకరణ సంఘం ఆర్థికంగా చేయూతనందించాలని భావించి "మనవాళ్ళకు మన సాయం" గా రూ.20,000/- అక్షరాలా ఇరవై వేల రూపాయల నగదును బెలగాం జయప్రకాష్ నారాయణ్ (జయబాబు) చేతుల మీదుగా అందజేసింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం శిష్టకరణ సంఘ కార్యదర్శి డొంకాడ లక్ష్మణరావు, 'మనవాళ్ళకు మన సాయం' అడ్మిన్ పక్కి రవీంద్రనాథ్, బెహరా రమేష్ పాత్రుడు పాల్గొన్నారు.



## శిష్టకరణం లిఫ్టింగ్ హాండ్స్ 12 వ ఈవెంట్

విజయనగరం జిల్లా గంట్యాడ మండలం నరవ గ్రామంలో నివాసం ఉంటున్న శ్రీమతి మానాపురం పద్మకు ఇద్దరు కూతుర్లు. ఒక అమ్మాయికి మ్యారేజ్ చేయగా, ఇంకొక అమ్మాయి మ్యారేజ్ కి ఉంది. ఈలోగా భార్య భర్తలు ఒక శుభకార్యానికి విశాఖపట్నం వెళుతుండగా విధి వక్రీకరించి వీరి యొక్క వాహనం యాక్సిడెంట్ గురై, పద్మ గారి యొక్క భర్త మానాపురం శ్రీనివాసరావుని ఆర్టీసి బస్సు ఢీకొనడంతో స్పాట్లో మరణించడం జరిగింది. ఈ సంఘటన జరిగి 8 నెలలు అయింది.

ఇంటి పెద్ద మరణించడంతో పద్మ గారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. అప్పటికే ఆమె భర్తకు చేదోడుగా ఉంటూ విజయనగరం పట్టణంలో ఒక హోల్సేల్ షాప్ లో నైటీలు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం ఈ టైలరింగ్ అనుభవం ఉండడంతో, ఆమె సొంతంగా మిషను ఇంటి వద్ద కుట్టుకొని జీవనం సాగిద్దాం అనే ఉద్దేశ్యంతో ఉన్నారు. ఈ విషయాన్ని గ్రూప్ సభ్యులైన శ్రీ బగ్గాం జోగారావు గా గ్రూప్ అడ్మిన్స్ దృష్టిలో తీసుకురావడం జరిగింది.

దీనిపై శ్రీ త్యాడ ప్రసాదు, శ్రీ బగ్గాం జోగారావు నరవ గ్రామం వెళ్ళి, ఆమెతో పూర్తి విషయాలు మాట్లాడి, అక్కడనుండి గ్రూప్ అడ్మిన్ శ్రీమతి సంజుక్త తో కూడా మాట్లాడించడం జరిగింది. అప్పుడు ఆమెకు ఒక మిషను కావాలనీ లిఫ్టింగ్ హ్యాండ్ గ్రూపుని అభ్యర్థించడం జరిగింది. దీనిపై అడ్మిన్లు ఆమెకు హామీ ఇచ్చి, ధైర్యం చెప్పడం జరిగింది.

కనుక గ్రూప్ సభ్యులందరూ ఎప్పటిలాగే మీ అవకాశాల మేరకు ప్రతి ఒక్కరు స్పందించి, మానాపురం పద్మ గారి కుటుంబానికి, ఆర్థికంగా చేయూతనందించి వారి కుటుంబం తిరిగి మరల గాడిలో పడేటట్టు మన లిఫ్టింగ్ హ్యాండ్ తరపున సహాయం చేస్తారని ఆశిస్తున్నారు. అలాగే ఎప్పటిలాగే మీరు పంపవలసిన అమౌంటు మన అడ్మిన్ గారైన శ్రీమతి సంజుక్త ప్రసాద్ కి ఫోన్ పే ద్వారా 9848472818 కి పంపవలసిందిగా కోరుచున్నారు.

## 'మేమున్నాం సేవా సంస్థ' చలువ పందిరి ఏర్పాటు

మానవ సేవే మాధవ సేవగా 'మేమున్నాం సేవా సంస్థ' ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీ శ్రీనివాస్ వీణం వారి ఆధ్వర్యంలో, మండే వేసవిలో గూడూరు - బ్రహ్మపురం రైల్వే గేటు వద్ద చలువ పందిరి ఏర్పాటు చేయడం జరిగింది.




ప్రధాన రహదారి గుండా ఇటుగా వెళ్ళే వాహన చోదకుల సేద తీరాలని చలువ పందిరి ఏర్పాటు చేయటం వలన పాదచారులు, వృద్ధులు, ప్రజలు, వాహనదారుల కి నిలువ నీడ లేని ఈ ప్రదేశంలో చలువ పందిరి వేసి చల్లని నీడ కల్పించడం ఈ చర్య ఎంతో అభినందనీయమని స్థానికులు, సంస్థ యొక్క ఆవశ్యకతను తెలుసుకుని కొనియాడారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సంస్థ సభ్యులకు ధన్యవాదాలు.

## మరణించినా మరో ఐదుగురుకి నూతన జీవితం అందించిన శ్రీనివాసరావు


JEEVANDAN AP

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

CERTIFICATE OF APPRECIATION

DONOR FAMILY

Jeevandan Andhra Pradesh acknowledges and appreciates the family of Shri. VENKUMAHANTHI SRINIVASA RAO, H/o SALIHUNDAM SUNEETHA, R/o Plot No-15, Arun Kiran Residency F1, Opp. Rama Ramalingeswara Temple, Old Duppada, Vizianagaram, Andhra Pradesh - 535003 for donating his organs under JEEVANDAN Scheme on 02.05.2024 in M/s Visakha Institute of Medical Sciences (VIMS Hospital), Visakhapatnam.

THIS HUMANITARIAN ACT HAS MADE A PROFOUND DIFFERENCE IN THE LIVES OF OTHERS

Place : Vijayawada
Date : 02.05.2024

CTC
JEEVANDAN, AP

విజయనగరం జిల్లా గోవిందపురానికి చెందిన వెంకుమహంతి శ్రీనివాసరావు (54) ఏప్రిల్ 21వ తేదీన అధిక రక్త పోటు కారణంగా మెదడులో రక్తస్రావం జరగటం వలన స్పృహ కోల్పోవడం జరిగింది. వైద్య సేవల నిమిత్తం కుటుంబ సభ్యులు ఆయనను విజయనగరం లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ చేశారు. తలలో తీవ్రంగా రక్తస్రావం జరగడంతో వైద్య బృందం అత్యుత్తమ వైద్యం నిమిత్తం విశాఖపట్నం విమ్స్ ఆస్పత్రికి ఈనెల 29న తరలించడం జరిగింది. ఆసుపత్రి వైద్యులు తీవ్రంగా శ్రమించిన అప్పటికి ఆయన అవయవాలు ఒక్కొక్కటిగా పనిచేయకుండా పోతున్నాయి. దీంతో వైద్యులు ఆయన బ్రెయిన్ డెడ్ అయినట్లుగా ప్రకటించారు. మరణించిన శ్రీనివాస్ ఆరోగ్య శాఖలో ఉద్యోగి కావడంతో వారి కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కలిగి ఉంది. దీంతో వారు అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చారు. కుటుంబ సభ్యుల అనుమతి మేరకు ఆసుపత్రి సిబ్బంది శ్రీనివాస్ రావు శరీరం నుంచి రెండు కళ్ళు, రెండు కిడ్నీలు, లివర్ ను తొలగించి జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం వేరే ఆసుపత్రులకు తరలించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది శ్రీనివాసరావు మృతదేహానికి వందనం చేస్తూ ఘన వీడ్కోలు పలికారు. ''లేఖ 'జోహార్లు అర్పిస్తోంది.

# ఆలంబన క్షేత్రం

## చలివేంద్రం ఏర్పాటు

శ్రీకాకుళంపట్టణంలోని పురుషోత్తంనగర్ కాలనీలో ఈ వేసవికాలంలో దాహార్తుల పాదచారుల కోసం, విద్యార్థులు, కార్మికులు తదితరుల కోసం, మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ పోలుమహంతి శ్రీకాంత్ గారి న్యూసెంట్రల్ స్కూలు ఆధ్వర్యంలో చలివేంద్రం నిర్వహిస్తున్నారు.




## భక్తులకు మజ్జిగ పంపిణీ

హిరమండలం, సుభలయ గ్రామ దేవత పెద్ద పండుగలకు విచ్చేసే భక్తుల కోసం న్యూ బ్యారేజి సెంటర్ లోని శిష్ట కరణ సంఘం చలివేంద్రం వద్ద సంఘం అధ్యక్షులు అల్లెన సురేష్ ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రత అధికం కావడంతో పండుగలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని, తన తండ్రి దివంగత అల్లెన వైకుంఠరావు జ్ఞాపకార్థం మజ్జిగను భక్తులకు వితరణ చేసినట్లు తెలిపారు .



## ఎయిర్ కూలర్ వితరణ

శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, పార్థ కళ్యాణ వెంకటేశ్వర స్వామి టెంపుల్ కొరకు ఎయిర్ కూలర్ ను వితరణ చేశారు. ఇది శ్రీమతి బగ్గం ధర్మరావు రిటైర్డ్ ఎం.ఈ.ఓ, శ్రీకాకుళం ద్వారా జరిగింది.




# Free Medicines

# by courier for 100 days

**SOLEN**
**PHARMACEUTICALS**

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**


## ఆర్భాటంగా హెల్పింగ్ హాండ్స్ 25 వ ఈవెంట్ ముగింపు










మే 27 విజయనగరం జిల్లా గరివిడి లో డి.ఎఫ్.ఎన్ కాలనీలో జరిగిన 25వ ముగింపు సేవా కార్యక్రమం పెద్ద సంఖ్యలో బంధువులు హాజరై ఘనంగా నిర్వహించారు.

మధ్యాహ్నం 2 గంటలకు ఈవెంట్ సమావేశం ప్రారంభ మైనది. గ్రూప్ తరపున మొత్తం అందిన ఆర్థిక చేయూత రూ 79,423/-. ఇందులో చెక్ నంబర్ 000738/01.05.2024న రూ 7,000/- షాప్ నిర్మాణం కోసం, వెయింగ్ మిషన్ కొరకు రూ 900/- క్యాష్ రూపంలో 25.05.2024 తేదీన, 26.05.2024 న షాప్ మెటీరియల్ నిమిత్తం రూ 8,665/- ను అందించగా, మిగిలిన అమౌంట్ రూ 62,858/- చెక్ ను, మరియు రిబ్బన్ కట్టింగ్ తో షాప్ ఓపెనింగ్ జాతీయ శిష్టకరణ అధ్యక్షులు శ్రీ డీ.వీ. కృష్ణా రావు గారి చేతుల మీదుగా, శ్రీమతి మానాపురం సుమంగళి గారికి 26.05.2024 ఆదివారం అందజేయడం అయ్యింది. అనంతరం, అక్కడే సమావేశం ఏర్పాటు చేసిన నిర్వాహకులు శ్రీమతి మానాపురం సుమంగళికి ఈ ఈవెంట్ కి వచ్చిన అకౌంట్ బిలిటీ – బ్యాలెన్స్ షీట్ గ్రూప్ ఫౌండర్, నిర్వాహకులు శ్రీ పక్కి ఉమామహేశ్వర రావు గారు చదివి వినిపించారు. శిష్టకరణ ప్రముఖుల సమక్షంలో చెక్ అందజేశారు.

## 50వ సారి రక్తదానం చేసిన శ్రీ రవి కుమార్‌కు గౌరవం

విశాఖపట్నం: 50వ సారి రక్తదానం చేసిన శ్రీ రవి కుమార్, ఎం.ఆర్.ఓ ను శ్రీ డి.వి.ఎస్. గోపికృష్ణ గౌరవించారు. నిరంజన్ హాల్‌లో 28 యూనిట్ల రక్తాన్ని దాతల నుండి సేకరించగా, విశాఖపట్నంలోని ఇతర ప్రాంతాల నుండి 125 యూనిట్ల రక్తం సేకరించారు.



# సౌభ్రాతృత్వ పుట - ఏ.ఐ.ఎస్.కే.ఏ.

## విజయనగరం చీపురుపల్లి, ఉర్లామ్ సంఘాల సన్మానం



అఖిల భారత శిష్టకరణ జాతీయ అధ్యక్షులు, శ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు 26 మే న స్థానిక చీపురుపల్లి శిష్టకరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి శిష్టకరణ సంఘం సభ్యులు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. హైదరాబాద్ శిష్టకరణ కుల సంఘాన్ని గత రెండున్నర దశాబ్దాలుగా దశదిశల అభివృద్ధి పరిచి వ్యాపింప చేశారని పలువురు సంఘ సభ్యులు కొనియాడారు. దేశ దేశాల్లో ఉన్న శిష్టకరణ కుల సభ్యులను చైతన్యపరుస్తూ శిష్టకరణ కుల సంఘ సభ్యులను అత్యున్నత స్థాయికి తీసుకురావడానికి జాతీయస్థాయిలో ఈ సంఘానికి తగిన గుర్తింపు రావడానికి ఆయన ఎనలేని కృషిచేశారని వారు కొనియాడారు.



ఈ సందర్భంగా చీపురుపల్లిలో గల శిష్టకరణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బంటుపల్లి రాంబాబు ఇంటికి వచ్చి సంఘ అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. అనంతరం కృష్ణారావుని విజయనగరం జిల్లా శిష్టకరణ గౌరవ అధ్యక్షులు శ్రీ రేగులవలస ఆనంద్ పట్నాయక్, జిల్లా శిష్టకరణ సంఘం వైస్ ప్రెసిడెంట్ ప్రభాత్ కుమార్, చీపురుపల్లి మండల శిష్టకరణ సేవా సంఘం ప్రెసిడెంట్ రఘుపాత్రుని శివప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రఘుపాత్రుని శ్రీను (నెట్ శ్రీను), సెక్రటరీ వెంకుమహంతి వేణు, ట్రెజరర్ కుప్పిలి శ్రీను కలిసి ఇతర సంఘ సభ్యులు ఆయనను సాలువాతో ఘనంగా సత్కారించారు. జాతీయ అధ్యక్షులు కృష్ణారావు మాట్లాడుతూ రానున్న రోజులలో ఈ పరంపర కొనసాగాలని, కొత్త ఆలోచనలు, ఆకాంక్షలకి నిత్యం స్వీకరించి రానున్న భవిష్యత్ తరాలకు గట్టి పునాదులకి ఎప్పుడు ముందుంటానని శిష్టకరణ సంఘ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. అతిత్వరలో మన అందరి కల సాధిస్తాం ఓబీసీ అని అన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు “ఐస్కా” అవార్డులు

2023 సంవత్సరం మాదిరిగానే, భారతదేశం అంతటా వివిధ రాష్ట్ర బోర్డులు, సి.బి.ఎస్.ఇ, ఐ.సి..ఎస్.ఇ మరియు ఇతరులు నిర్వహించే 2024 పదో తరగతి (ఎస్.ఎస్.సి) మరియు పన్నెండో తరగతి (హెచ్.ఎస్.సి, పి.యు.సి లేదా ఇంటర్మీడియట్) పరీక్షలలో అధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించాలని ఐస్కా ప్రతిపాదించింది.

అన్ని శిష్టకరణం వాట్సప్ గ్రూపుల్లో పంపించిన ఒక సందేశంలో, అధ్యక్షులు శ్రీ డి.వి.కృష్ణారావు శిష్టకరణం మరియు ఇ.సి సభ్యులు, విజయవంతమైన విద్యార్థులను అభినందిస్తూ రాబోయే నెలల్లో వివిధ ఉన్నత విద్యా కోర్సుల ప్రవేశ / పోటీ పరీక్షలకు హాజరై విజయంతో తదుపరి కెరీర్లను కొనసాగించాలని ఆకాంక్షించారు.

అలాగే, అధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం జరుగుతుందని, తల్లిదండ్రులు/ సంరక్షకులు/ విద్యార్థులు తమ అకడమిక్ అచీవ్ మెంట్ వివరాలను మార్కులతో సహా నిర్ణీత ఫార్మాట్ లో 2024 జూన్ 15 లోగా అందజేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల నుండి సమాచారం అందుకున్న తరువాత, అవార్డు గ్రహీతల తుది జాబితా, కార్యక్రమం యొక్క తేదీ మరియు వేదిక ఆయా తల్లిదండ్రులు / విద్యార్థులు హాజరు కావడానికి తెలియబరచ పడుతుంది.

కోరిన వివరాలను వాట్సాప్ సందేశంలో

- డాక్టర్ చౌదరి ప్రసాద్ (మోబ్ 9482549472 / 9242124642) లేదా
- శ్రీ డి నరేష్ కుమార్ పట్నాయక్ (9640567625) లేదా
- శ్రీ బెహరా నాగభూషణ రావు (9440059186)

కు పంపాలి.

**వివరాలు పంపాల్సిన ప్రొఫార్మా:**

1. పూర్తి పేరు
2. తండ్రి లేదా తల్లి పేరు
3. పరీక్ష పేరు
4. బోర్డు పేరు
5. శాతం తెలుపుతూ మొత్తం మార్కులు
6. నివాస చిరునామా
7. మొబైల్ నెంబర్
8. ఈ మెయిల్ ఐడీ
9. ఏదైనా ఇతర సంబంధిత సమాచారం

10 మార్కుల జిరాక్స్ కాపీ

2023లో నిర్వహించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం.



# సౌభ్రాతృత్వ పుట - ఏ.ఐ.ఎస్.కే.ఏ.

## ఐస్కా వారి కరపత్రం

ఐస్కా ఈ మధ్య ఓ కరపత్రాన్ని విడుదల చేసింది. ఇటీవలి సంవత్సరాలలో వారి కార్యకలాపాల యొక్క ముఖ్యాంశాలైన అధ్యక్షుడు శ్రీ డి.వి.కృష్ణారావు శిష్టకరణం ఎన్నిక, అఖిల భారతదేశం నుండి 65 మంది కమిటీ నాయకుల నియామకం, ఒబిసి కోసం ప్రయత్నాలు, సివిల్స్ సాధించినవారు మరియు ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించడం వంటి అంశాలను ఇందులో సంగ్రహించడం జరిగింది. అలాగే ఈ కరపత్రం, రాబోయే ఐస్కా 2025 శతాబ్ది ఉత్సవాలకు మరియు ప్రతిభావంతులైన విద్యార్థులను 2024 సత్కారానికి, ఆర్థిక, భౌతిక, కమ్యూనికేషన్లు, లాజిస్టిక్స్, ప్రోటోకాల్ లేదా మరేదైనా మద్దతును అందించాలని, అందరు శిష్టకరణాలకు విజ్ఞప్తి చేస్తుంది.



# సౌభ్రాతృత్వ పుట - తెలంగాణ

## శ్రీ కృష్ణారావుకు "స్వా" వారిచే గజమాల సత్కారం

మే 23న శిష్టకరణ సంక్షేమ సంఘం (స్వా) హైదరాబాద్ సభ్యులచే శ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు గారు భారత ఆహార సంస్థ సభ్యులుగా ఎన్నికైనందుకు ఘనంగా గజమాల తో సత్కరించారు. ఐస్వా ఆఫీస్ చందానగర్ లో ఈ సత్కారం జరిగింది.



గజమాలను శ్రీ శంకర్ పట్నాయక్, శ్రీ ఉరిటి పార్వతీశం తీసుకుని రాగా, శ్రీ తిరుపతి రావు, శ్రీ పార్థసారథి, శ్రీ ప్రకాష రావు, శ్రీ ఆనంద్, తదితర కార్యవర్గ సభ్యులుశ్రీ మరియు శ్రీమతి వెంకట కృష్ణరావు ను సన్మానించారు.

శ్రీ దశమంత్రి నరేష్ సారధిగా, శ్రీ మంత్రి నరసింహారావు వ్యాఖ్యాతగా కార్యక్రమం రక్తి కట్టించారు. ఆహ్వానం మేరకు ఐక్యవేదిక, "శిష్టకరణ లేఖ" సభ్యులు శ్రీ శేఖరమంత్రి నరహరినాథ్, శ్రీ జె వి చంద్రబాబు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పలువురు సభ్యులు మాట్లాడుతూ.. తమ తమ అభిప్రాయాలు, శుభాకాంక్షలు వెల్లడించారు. శ్రీ వెంకట కృష్ణ రావు గారు మాట్లాడుతూ రానున్న రోజులలో ఈ వరంపర కొనసాగాలని, కొత్త ఆలోచనలు, ఆకాంక్షలని నిత్యం స్వీకరించి రానున్న భవిష్యత్ తరాలకు గట్టి పునాదులకి ఎప్పుడు ముందుంటానని విన్నవించ్చారు. పలు కుల నాయకులతో SWA కార్యాలయంలో మిక్కిలి ఆనందంతో ఈ కార్యక్రమం అంబరాన్ని తాకి విందుతో ముగిసింది.

# సౌభ్రాతృత్వ పుట - ఒడిశా

## ఒడిశా అసోసియేషన్ సమావేశం

ఒడిషాలోని భువనేశ్వర్ లోని ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియాలో 2024 మే 19న ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు జనరల్ సెక్రటరీ శ్రీ జక్కువ చక్రపాణి పట్నాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశంతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒడిశా ప్రభుత్వ ఆరోగ్య సేవల డైరెక్టర్ కమ్ సెక్రటరీ డాక్టర్ గున్ను రాణి పట్నాయక్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కోవిడ్ వారియర్స్ శ్రీమతి కీర్తి పట్నాయక్, శ్రీ. అవిలాల శ్రీధర్, అడ్వకేట్ జయదేవ్ ను సన్మానించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ప్రతిభావంతులైన యువతీ యువకులను సన్మానించారు.

ఈ కార్యక్రమానికి కేంద్ర బిందువుగా, శిష్టకరణ్ అసోసియేషన్, భువనేశ్వర్, ఒడిశా అధ్యక్షులు డాక్టర్ రఘుపాత్రుని భీమారావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మ్యాట్రిమోనియల్ నిలిచింది. తల్లిదండ్రులు, వధూవరులు సహా దాదాపు యాభై మంది సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రతి అభ్యర్థి స్లైడ్ లను కలర్ లో స్క్రీన్ పై ప్రదర్శించారు. చాలా మంది తల్లిదండ్రులు నేరుగా ఒకరితో ఒకరు సంభాషించారు. వధూవరులు కూడా ఒకరితో ఒకరు సంభాషించుకున్నారు. మూడు జంటలు పెళ్లికి ముహూర్తం దాదాపు ఖరారైనట్లు తెలిసింది. తల్లిదండ్రులు, వధూవరుల ప్రయోజనం కోసం సుమారు డెబ్బై స్లైడ్లను ప్రొజెక్ట్ చేశారు. బెంగళూరు, హైదరాబాద్ లలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు-వధూవరుల స్థితిగతులు దాదాపు ఒకేలా ఉన్నాయని తల్లిదండ్రులు, వధూవరులకు సాంకేతిక సమాచారం అందించారు. వీరిలో ఎక్కువ మంది విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను వినియోగించుకున్నారు. కొంతమంది వధువులు అధ్యక్షుల ఇంట్లో బస చేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు నాయకులు పాల్గొని సన్మానించబడ్డారు.






వారిలో కొందరి పేర్లు సమాచారం కోసం జాబితా చేయబడ్డాయి. అసోసియేషన్ బహిరంగ ఆహ్వానం మేరకు, వ్యక్తిగత ఆహ్వానాల మేరకు విశాఖపట్నానికి చెందిన సీనియర్ నాయకులు శ్రీ పి.వి.టి.రమణారావు, బలివాడ హరిబాబు, విజయనగరం జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు శ్రీ బెహెర నాగభూషణరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బగ్గం సుధాకర్, శ్రీ వాండ్రంగి వెంకటేష్, రాయగడ సంఘం నుంచి శ్రీ కుప్పిలి శ్రీనివాస్ పట్నాయక్, కాకినాడ నుండి శ్రీ గౌరీశంకర్, శ్రీ జనుమహంతి శ్రీహరి, శ్రీ బలివాడ జగదీష్. ఛత్తీస్ గఢ్ కు చెందిన సీనియర్ నాయకులు ఎస్ రమేష్ పట్నాయక్, నరసన్నపేటకు చెందిన శ్రీ గండ్రేటి తిరుపతిరావు, శ్రీమతి విజయలక్ష్మిలను జ్ఞాపికతో సత్కరించారు. ఖుర్దాకు చెందిన యూ.ఎస్.ఎం పట్నాయక్ తో సహా అనేక జంటలకు ప్రత్యేక సన్మానాలతో పాటు, ఖుర్దా (జట్నీ) కు చెందిన అందరు కమ్యూనిటీ సభ్యులను కూడా సత్కరించారు.



ప్రొఫెసర్ డాక్టర్ రఘునాథ్ పట్నాయక్, డాక్టర్ బీనా పట్నాయక్, రామారావు పట్నాయక్, మాజీ రాష్ట్రపతి శ్రీమతి ఉమా పట్నాయక్ లను వారి జీవిత భాగస్వాములతో సత్కరించారు. తిరుగు ప్రయాణంలో ఖుర్దా రోడ్ రైల్వే స్టేషన్ లో మన బంధువులను కలుసుకుని ఒడిశాకు చెందిన ప్రసిద్ధ స్వీట్ బాక్స్ లను అందించిన ఏఐఎస్ సీఏ నాయకులు శ్రీ రాజగోపాల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ముందస్తు పనుల కారణంగా కొందరు ఈ కార్యక్రమానికి రాలేకపోయినా సందేశాలు పంపారు.

నిద్ర, తిండి లేకుండా అహర్నిశం గడిపే జేసీ పట్నాయక్ కృషి ఫలితమే ఈ మెగా ఈవెంట్ విజయంగా నిరూపితమైంది. జేసీ పట్నాయక్ గారి కృషి అభినందనీయం.

*- డా.భీమారావు నుండి అందిన కంటెంట్*

# సౌభ్రాతృత్వ పుట - ఆంధ్ర ప్రదేశ్



## రాజకీయ రంగంలో శిష్టకరణాలు – మే 2024

1) విశాఖ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు శ్రీ జగ్గుమంత్రి గణేష్ ఓట్లు అభ్యర్థించారు.




"నీతి నిజాయితీకి నిలువుటద్దం లాంటి శ్రీ జె.డి లక్ష్మి నారాయణ, జై భారత్ పార్టీ పెట్టారు. నేను, వెంకట గణేష్ ఎం.టెక్ ఇంజనీరింగ్ పరిశోధనా రంగం లో విశిష్ట సేవలు అందించాను. ఇపుడు జై భారత్ పార్టీ విశాఖ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. విద్యావంతుల మీ అమూల్యమైన ఓటును టార్చ్ లైట్ గుర్తుకి వేసి మన ప్రాంత అభివృద్ధి కి తోర్పాటు అందిస్తారు అని కోరుతున్నాము."

2) విశాఖ పశ్చిమ నియోజిక వర్గం ప్రస్తుత శాసనసభ్యులు, 2024 సార్వత్రిక ఎన్నికల తెలుగుదేశంపార్టీ శాసన సభ అభ్యర్థి శ్రీ గణబాబుకి సంఘీభావం తెలిపిన శిష్టకరణములు.







తేది 04.05.2024, 6.00 గంటల కు తెలుగుదేశం పార్టీ కార్యాలయం గోపాలపట్నం లో ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సాధికార సమితి మహిళా కన్వినర్ శ్రీమతి సి.హెచ్ కవిత, ఏం వెంకట్రావు నేతృత్వంలో, శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ ప్రతాపరావు శ్రీనివాస్ రావు, శ్రీ బాసంగి తిరుపతి రావు, శ్రీ ఎన్ వెంకటేస్వర రావు పర్యవేక్షణలో, సుమారు 200 మంది బంధువుల సమక్షంలో, పశ్చిమ నియోజ కవర్గం శిష్టకరణాలు తెలుగు దేశం పార్టీకి సంఘీభావం తెలియజేసారు.

అభ్యర్థి శ్రీ గణబాబు మాట్లాడుతూ నేను మళ్ళీ శాసనస భ్యునిగా విజయం సాధించాక శిష్టకరణ సంక్షేమమే ప్రధాన ఎజెండాగా సహాయ సహకారాలు అందిస్తానని, విచక్షణతో ఓటు వేయాలని కోరారు. శిష్టకరణ నాయకులు శ్రీ ఎన్ గజపతి రావు మాట్లాడుతూ, శిష్టకరణాల రాజకీయ చతురుత, వారు తెలుగు రాష్ట్రాల్లో ఎలా స్థిరపడ్డారో వంటి విషయాలు వివరించి, మాకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియ జేశారు. ఈ సందర్భంగా, ఎక్కడా సంఘాల పేర్లు ప్రస్తావించకుండా, పలువురు శిష్టకరణ ప్రముఖులు మాట్లాడుతూ సంఘీ భావం తెలియజే సారు.

ఈ కార్యక్రమంలో శ్రీ బాసూరి శ్రీనివాస్ రావు , శ్రీ బలివాడ హరిబాబు ,శ్రీ ఆంజనేయ శర్మ, శ్రీ కుప్పిలి శర్మ, శ్రీ బగ్గాం విద్యాసాగర్, శ్రీ సి.హెచ్ చంద్రశేఖర్, శ్రీ ఎన్ నాగేశ్వరావు, శ్రీ మరుపల్లి సతీష్, శ్రీ మానాపురం తిలక్ పట్నాయక్, శ్రీ మానాపురం సురేష్, శ్రీమతి పుష్పలత, శ్రీమతి రాధ, శ్రీ శేఖర్, శ్రీ కుమార్, శ్రీ పొట్నూరు ఫణీంద్ర, శ్రీమతి బెహరా దివ్య, తదితరులు పాల్గొన్నారు.

రాత్రి టిఫిన్స్ తో పాటు డిన్నర్ ఏర్పాటులు కూడా చేశారు.

3) కార్పొరేషన్ ఏర్పాటుకు వైఎస్ జగన్ కు కృతజ్ఞత.

5/5/24 న నరసన్నపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సదాశివుని కృష్ణ, వై.ఎస్ జగన్ కార్పొరేషణ్ ఏర్పాటు చేసి ఆదుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. శ్రీధర్ పాల్గొన్నారు.

4) కూటమి అభ్యర్థుల కోసం ఇంటింటి ప్రచారం

6-5-2024 నాడు గాజువాక నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు గారు, పార్లమెంట్ కూటమి



అభ్యర్థి శ్రీ భరత్ గారి కోసం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బి.జె.పి నాయకురాలు శ్రీమతి ప్రేమా పట్నాయక్.

5) విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం



తేదీ 6 మే 2024న విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ గారి విజయానికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న 32వ వార్డు కార్పొరేటర్ జనసేన నాయకులు డాక్టర్ కందుల నాగరాజు గారు, ప్రముఖ కొరియోగ్రాఫర్ శ్రీ జానీ మాస్టర్ గారు, బి.జె.పి విశాఖ జిల్లా కార్యదర్శి మంత్రి శాలివాహన్ మరియు బి.జె.పి, టి.డి.పి, జనసేన నాయకులు.

6) వైఎస్సార్సీపీ అభ్యర్థులకు మద్దతు

వైఎస్సాఆర్సీపీ విశాఖపట్నం లోక్ సభ అభ్యర్థి శ్రీమతి బొత్స ఝున్సీలక్ష్మి, ఉత్తర నియోజకవర్గం అభ్యర్థి శ్రీ కె.కె. రాజు గార్లకి మద్దతుగా తేది 06.05.2024 సోమవారం సాయంత్రం 6.30 గంటలకు శిష్టకరణ ఆత్మీయ సమావేశాన్ని, వేదిక ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్, బ్యాంకు స్ట్రీట్, మురళీనగర్ లో జరిగింది. ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీ[illegible]నుషా పట్నాయక్ ఆధ్వర్యంలో, ముఖ్య అతిధులుగా డా. వై.వీ సుబ్బారెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ మంత్రి రాజశేఖర్, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి.ఎల్.ఎన్ పట్నాయక్, పూర్వ స్టాండింగ్ కమిటీ చైర్మన్ జీ.వీ.ఎం.సీ శ్రీ బెహరా భాస్కరరావు,ఇతర వైఎస్సార్సీపీ నాయకులు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

7) భీమిలిలో శిష్టకరణాల ఇంటికి వెళ్లి ప్రచారం

భీమిలి అభివృద్ధి ప్రదాత శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారికి ఎమ్మెల్యేగా, అలాగే విశాఖ జిల్లా ఆడపడుచు ఉన్నత విద్యావంతురాలు అపర మేధావి శ్రీమతి బొత్స ఝాన్సీని ఎంపీగా, రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని, విశాఖ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, భీమిలి జోన్ జీవీఎంసీ 1,2,3 వార్డు పరిధిలో ఉన్నటువంటి శిష్ట కర్ణ సంఘం కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి కోరారు. ఈ





కార్యక్రమంలో శిష్టకరణ సంఘం మహిళ విభాగం సభ్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

8) తగరపువలసలో వైఎస్సార్సీపీ మద్దతు సభ

భీమిలి నియోజకవర్గం తగరపువలస లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో వైయస్సార్సీపీ విశాఖపట్నం మహిళా ప్రధాన కార్యదర్శి శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన శిష్టకరణాల ఆత్మీయ సమావేశం లో సభ్యులు భీమిలి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కు మద్దతు తెలిపారు. ఈ



*(తదుపరి పేజీలో ...)*

# సౌభ్రాతృత్వ పుట - ఆంధ్ర ప్రదేశ్



## రాజకీయ రంగంలో శిష్టకరణాలు – మే 2024

*(మునుపటి పేజీ నుండి ...)*

సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగన్ కు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధికి కంకణం కట్టుకుని ఉన్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం గా చేసుకుని ఉత్తరాంధ్ర ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావును అఖండ మెజారిటీ గెలిపించాలని కోరారు. ఛైర్మెన్ శ్రీమతి అనూష పట్నాయక్ మాట్లాడుతూ శిష్టకరణ సామాజిక వర్గానికి ఓబీసీ సాధన విషయంలో సంపూర్ణ సహకారం అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలుపుతూ ఈ ఎన్నికల్లో వైసీపీ గెలుపు తథ్యమన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి కి పాటుపడుతున్న జగన్ మోహన్ రెడ్డి కి మళ్ళీ పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో సర్వశ్రీ కే. చంద్ర మౌళి, కే. వెంకటేశ్వర బెనర్జీ, ఎస్.ఎన్.కే. మహంతి, ఆరికతోట చంద్రమౌళి, ఇ. గోవింద్, కే. శంకరరావు, ఎస్. శ్రీనివాసరావు, ఎస్. దుర్గా పట్నాయక్, ప్రదీప్ పట్నాయక్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

9) శ్రీకాకుళంలో జరిగిన శిష్టకరణల ఆత్మీయ సమ్మేళనంలో శ్రీమతి అనుష్క పట్నాయక్, శ్రీ సదాశివుని కృష్ణ.



10) 107 బూత్ లో నూరు సంవత్సరాల వృద్ధురాలు శ్రీమతి వీణం రావమ్మ (100) ఓటు హక్కు వినియోగం.




11) మన్యం పార్వతీపురం జిల్లా పార్వతీపురం పురపాలక సంఘ వైస్ చైర్మన్, ప్రముఖ వైఎస్సార్సీపీ నాయకుడు, శిష్టకరణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బెలగాం జయబాబు, కురుపాం ఎన్నికల ప్రచారానికి కురుపాం వచ్చిన సందర్భంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో వేలాదిమంది కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానిస్తున్న శ్రీ చంద్రబాబు నాయుడు.



12) పెడన నియోజక వర్గ కాబోయే శాసన సభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ను, శ్రీ శ్రీనివాస్ వీణం వారి ఆధ్వర్యంలో రెండు మరియు మూడు వార్డుల స్థానిక యువత, మర్యాద పూర్వకంగా వారిని 15/5/24 న స్వగృహము వద్ద కలిసి పెడన ఎమ్మెల్యే గా విజయం వరించడం ఖాయం అని పూర్తి మద్దతు తెలిపారు. రాబోవు రోజుల్లో రెండు మరియు మూడు వార్డులకు అభివృద్ధిలో తగు ప్రాధాన్యం ఇవ్వాలని, ఈ వార్డుల్లో గత ఎనిమిది సంవత్సరాలుగా తిష్ట వేసి ఉన్న రిజిస్ట్రేషన్ భూ సమస్యలు మరియు ఇతర సామాజిక అంశాలు అభివృద్ధి గురించి తెలిపి, స్థానిక నాయకులని, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.



13) శిష్టకరణ సాధికార సమితి ఆధ్వర్యంలో మే 10వ తారీఖున శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు, శ్రీ గోండు శంకర్ మరియు శ్రీకాకుళం టిడిపి కూటమి అభ్యర్థి సమక్షంలో 108 మంది సభ్యులు తెలుగుదేశం లో చేరిక.



శిష్టకరణ సాధికార సమితి ఆధ్వర్యంలో..

10.5.2024 (శుక్రవారం) ఉదయం 8.30 గం.లకు

...

శిష్టకరణ సాధికార సంఘం, శ్రీకాకుళం. సెల్: 73373 58699

14) గాజువాకలో జరిగిన బీసీ సంఘాల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో శిష్టకరణ సాధికార సమితి సభ్యు లు శ్రీ బలివాడ సత్యారావు తదితరులు.



15) పలాసలో ఎన్నిక ప్రచారంలో వైఎస్సార్సీపీ అభ్యర్థి సిదిరి అప్పలరాజు సతీమణితో కలిసి ప్రచారంలో పాల్గొన్న శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, శ్రీ సదాశివుని కృష్ణ, డబ్బిరూ భవాని శంకర్.



16) సంక్షేమ అభివృద్ధి పాలన విషయం జగన్ వెనుక అందరూ ఉంటారని, వైఎస్సార్సీపీ గెలుస్తుందని శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సదాశివుని కృష్ణ, శ్రీకూర్మం దేవస్థానం బోర్డు మెంబర్ శ్రీనివాస్ రావు, శ్రీ డబ్బీరు శ్రీనివాస్ (వాసు) అన్నారు. శ్రీకాకుళం లో వైఎస్ఆర్సిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో శ్రీ రౌతు శంకరరావు, శ్రీ రఘుపాత్రుని వైకుంఠ రావు తదితరులు పాల్గొన్నారు.




17) శ్రీ పి.వి.ఎస్. మధుసూదన రావు వారి కరపత్రం శ్రీకాకుళం లో.

18) పెడనలో ఇంటింటి ప్రచారంలో కూటమి తరపున శ్రీ వీణం శ్రీనివాస్.



19) భీమిలి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గంట శ్రీనివాసరావు గారు వారి నివాసంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలవడం జరిగింది.



# సౌభ్రాతృత్వ పుట - ఆంధ్ర ప్రదేశ్



## సీతమ్మధార అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

మే 19 ఉదయం గం. 11.30 లకు ఎం.వి.పి. కోలని కళ్యాణి మెస్ హాలులో అధ్యక్షులు శ్రీ గొడబ గౌరీ ప్రభాకర్ దాస్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగినది.

క్రింది తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగినది:

- \- శ్రీ వాండ్రంగి లంబోదర రావు ని మరియు శ్రీమతి బెహరా రాధా కుమారి ని కార్యవర్గం లోనికి కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది,
- \- సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ సభ్య కుటుంబాలలో దురదృష్టవశాత్తు మరణం సంభవిస్తే ఆరోజు వారికి భోజన సదుపాయం కల్పించాలని తీర్మానం ఆమోదించింది.
- \- పదవతరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్ నీట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు మెరిట్ అవార్డులు ఇవ్వాలని తీర్మానించారు: నీట్ ఉత్తమ విద్యార్థికి కీ. శే. ఉరిటి నాగభూషణ్ అవార్డు తో రు. 15,000/-లు నగదు; ఎంసెట్ ఇంజనీరింగ్ ఉత్తమ విద్యార్థికి శ్రీ కుప్పిలి కరుణ కుమార్ అవార్డు తో పాటు రు. 10,000/-లు నగదు; ఇంటర్మీడియట్ ఉత్తమ విద్యార్థికి శ్రీ గుమ్మ గాంధీ కృష్ణ అవార్డు తో పాటు రు. 7,500/- లు నగదు; మరియు పదవ తరగతి ఉత్తమ విద్యార్థికి శ్రీ సాలూరు మోహన్ రావు అవార్డు తో పాటు రు. 5,000/- లు నగదు.
- \- శిష్టకరణ సామాజిక వర్గంలో వ్యాపార రంగంలో ఉన్న వారందరిని సేకరించి ఒకరినొకరు సహాయ సహకారాలు అందించుకునేలా శిష్టకరణం బిజినెస్ మీట్ ను ఏర్పాటు చేయాలని తీర్మనం ఆమోదింఛింది.
- \- ఈ సమావేశానికి తన మనవడు చి. మేఘజ్ బాబు పదవతరగతిలో అత్యుత్తమ (96%) స్థాయి లో ఉత్తీర్ణత సాధించిన సంధర్భంగా శ్రీ సదాశివుని దేవీ వర (SDV) ప్రసాద రావు అందించిన ఆతిధ్యానికి సమావేశం కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించారు.

సమావేశంలో శ్రీయుతులు సహ అద్యక్షులు గుమ్మ గాంధీకృష్ణ, ఆర్ధిక వ్యవహారాల సలహాదారులు సదాశివుని దేవీ వర ప్రసాద రావు, సలహాదారులు కుప్పిలి కరుణ కుమార్, ఆడిటర్ కొట్టిశ మాధవ రావు, కన్వీనర్ సాలూరు మోహనరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బలివాడ గోపీనాథ్, సహ కోశాధికారి సదాశివుని శ్రీనివాస్, కార్యదర్శులు రేగులవలస వెంకట రవికుమార్, డబ్బీరు సత్యప్రసాద్, సంయుక్త కార్యదర్శులు కరకవలస సూర్య ప్రకాశ రావు, కోటిపాం శ్రీనివాస రావు, భాసూరు కిషోర్, కార్యవర్గ సభ్యులు ఎల్లుమహంతి చిరంజీవి శ్రీనివాస్ పాత్రుడు, సదాశివుని వసుంధర దేవి, భాసూరు రేణుక మరియు బెహరా రాధా కుమారి పాల్గొన్నారు.

*కోటిపాం రామశంకర రావు*

*ప్రధాన కార్యదర్శి*



## కరణాలపేట లో అమ్మవారి పండగ సంబరాలు

17-4-2024 బుధవారం నాడు కరణాలపేట గ్రామంలో అత్యంత వైభవోపేతంగా ఘనంగా జరిగిన సురమంగళ (సర్వమంగళ) అమ్మవారి పండగ సంబరాలు.

మనందరికి తెలిసిన ఒకే కుటుంబం నివసిస్తున్న గ్రామం శ్రీకాకుళం జిల్లాలోని పోలాకి మండలంలోని కరణాలపేట గ్రామంలో ప్రతియేడాదీ క్రమం తప్పకుండా శ్రీరామ నవమినాడు అమ్మవారి పండగ జరుపుకోవడం ఆనవాయితి. ఈ సంవత్సరం క్రోధినామ సంవత్సర శ్రీరామ నవమినాడు శ్రీ రఘుపాత్రుని దుర్గారావుగారు మరియు వారి అల్లుడు శ్రీ సదాశివుని కేశవరావుగారి కుటుంబాల ఆధ్వర్యంలో అమ్మవారి పండగ వేడుకగా జరిగింది. మేకపోతుల బలులు, అమ్మవారికి ప్రసాదాల సమర్పణ, పసుపుకుంకాలు, గాజులు, కొత్తచీరలు, ముడుపులు చెల్లించడంజరిగింది.





ఈ రోజు కరణాలపేటలోని శిష్టకరణాల వారసులందరూ మనవళ్ళు, మునిమనవళ్ళు బంధువులు వివిధ ప్రాంతాల నుండి ఢిల్లీ, బరంపురం, భువనేశ్వరం, విశాఖపట్నం, శ్రీకాకుళం తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో సుమారు 30-40 కార్లతో వచ్చి హాజరయారు. ఉదయం 8గం నుండి రాత్రి 8గం వరకు సందడిగా గడిపారు.







ఈ సందర్భంగా ఆ ఊరి వారసులు అయిన శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావుగారు, డా. బుడుమూరు సునీల్ గారు, శ్రీ పి.వి రమణమూర్తిగార్ల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సభలో శ్రీ రఘుపాత్రుని దుర్గారావు మరియు శ్రీమతి సరోజ దంపతులను, శ్రీ సదాశివుని కేశవరావు మరియు శ్రీమతి లక్ష్మి దంపతులను దుశ్శాలువతో సన్మానించి మెమెంటో అందజేశారు. అలాగే ఈ ఊరి ఏకైక దంపతులు శ్రీ జగదీష్ గారు మరియు శ్రీమతి శార్వాణి గార్లను, శ్రీ బుడుమూరు సునీల్ దంపతులను ఘనంగా సన్మానించారు.

మధ్యాహ్నం 12గం భోజనాలు మరియు సాయంత్రం 4గం కు మరలా అమ్మవారి ప్రసాదంతో భోజనాలు అతిథులందరూ చేశారు. తదుపరి అతిథులందరికి అమ్మవారి పూజలో పెట్టిన అరటిపళ్ళు, కొబ్బరికాయల ప్రసాదం, గాజులు మొదలయినవి అందజేశారు.

ఈ పండగకు మన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం (63/1979) అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వరరావుగారు మరియు ప్రచార కార్యదర్శి శ్రీ సదాశివుని లక్ష్మణరావుగార్లు, ఇతరనాయకులు హాజరవడం అందరూ సంతోషించారు. వీరు బంధువులందరితో సమావేశమై కరణాలపేట సమస్యలను తెలుసుకున్నారు, సరయిన రోడ్డు లేకపోవడం వైద్య సదుపాయాలు లాంటి విషయాలు తెలుసుకుని సంబంధిత అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు.

# సౌభ్రాతృత్వ పుట - ఆంధ్ర ప్రదేశ్

## విశాఖ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సత్కార కార్యక్రమంలో మంత్రి శ్యాం ప్రసాద్



నగరంలోని డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో హ్యూమన్ రైట్స్ డిఫెండర్స్ మీట్ పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ కౌన్సిల్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు న్యాయవాది బెవర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఇమంది శ్రీనివాసరావు, కార్యదర్శి నరేష్ కుమార్‌లతో పాటు పోలీస్ కంప్లెయింట్ ఆథారిటీ సభ్యులు కె,రంగరాజు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీలు ఎస్.దివాకర్‌లను ఘనంగా సత్కరించారు.

హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తాజాగా అమల్లోకి తీసుకువచ్చిన పలు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ కు సంబంధించి వివిధ జిల్లాల నుంచి పలువురు సభ్యులు పాల్గొన్నారు.




## గ్రంథాలయాల ఆవశ్యకత



వేసవి సెలవుల్లో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నందిగాం శ్రీనివాసరావు పట్నాయిక్ సూచించారు. హీరమండలం లో మండల శాఖా గ్రంథాలయంలో వేసవి సెలవులనుద్దేశించి గ్రంథాలయాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే విద్యారులు పుస్తక పఠనంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, దీంతో ఎంతో విజ్ఞానం పొందవచ్చని ఆయన సూచించారు.

## సాయిబాబా మందిరం వార్షికోత్సవ మహోత్సవం

మారుతి నగర్ పురిటిపెంటలో శిష్టకరణములచే నిర్మించబడిన శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం 18 వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీయుతులు ఆలయ ధర్మకర్త పి.జి.జె. మోహనరావు, ప్రధాన కార్యదర్శి సుధాకర్ పట్నాయిక్, కోశాధికారి నాగభూషణం మాష్టారు, ఆర్గనైజింగ్ కార్యదర్శి రేగ సురేష్, రేగ లత, బిత్తరపాటి ప్రసాదరావు మాష్టారు, బగ్గాం దామోదర రావు, ఇప్పలవలస విద్యాసాగర్, రత్నమాల, కంఠిమహంతి రామారావు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ పాల్తేరు వారి కళ్యాణ మండపం నందు జరిగిన అన్నదాన కార్యక్రమం కు సుమారు 1000 మందికిపైగా భక్తులు హాజరయ్యారు.





## పాత శ్రీకాకుళంలో అమ్మవారి వార్షికోత్సవంలో సన్మానం





16-5-2024 గురువారంనాడు శ్రీకాకుళం పట్టణంలోని పాత శ్రీకాకుళంలోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆదిత్య వాకర్స్ క్లబ్ 102 పాస్టు గవర్నర్, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు అయిన శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వరరావు గారిని, ఏ.పి. శిష్టకరణం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టరు అయిన శ్రీ సదాశివుని కృష్ణగారిని, తదితర శిష్టకరణ ప్రముఖులను నిర్వాహకులు సన్మానించారు. స్థానికంగా నివాసముంటున్న శ్రీ ఉమా మహేశ్వరరావు గారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. శిష్టకరణాల సామాజిక వర్గం అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.

# సౌభ్రాతృత్వ పుట - కలం స్నేహితులు


## సాహితీ సేవలో శిష్టకరణాలు – మే 2024

1) విశాఖపట్నం వాస్తవ్యులు రిటైర్డు తహశీల్దారు అయిన మన శిష్టకరణ సాహితీకారులు, కవి, రచయిత, విశాఖపట్నం జిల్లా బాలరంజని సంస్థ అధ్యక్షులు, నిరంతరం కవితా వ్యాసంగంలోనే తలమునకలయినవారు, తన కవితలను పుస్తక రూపంలో ప్రచురించిన కవి, కవిత్వమే ఊపిరిగా భావించి అటు నెల్లూరుకి చెందిన మనుమసిద్ధి కవన వేదిక ఇటు హైదరాబాదుకు చెందిన తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక. తదితర సంస్థలన్నీ నిర్వహించే కవితల పోటీలలో పాల్గొని వారి ప్రశంసలు పొందుతున్న సాహితీవేత్త శ్రీ పొట్నూరు సింహాచలం ఉరఫ్ లయన్ శివాజీ పట్నాయక్.






2) 15-5-24న సహృదయ సాహితి సమావేశంలో శేఖరమంత్రి ప్రభాకర్ గారిని సత్కరిస్తున్న సాహితీవేత్తలు.



3) సహృదయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో, ద్వారకా నగర్ ప్రిజం కళాశాలలో "ఉత్తమ తెలుగు సాహిత్యం" అనే అంశంపై కథకచేరి కార్యక్రమం నిర్వహించారు. సభాధ్యక్షుడు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ మానవ సంబంధాలు, విలువలు, సామాజిక సమస్యలు పరిష్కరించడానికి, విశ్లేషించడానికి కథలు దోహదపడతాయన్నారు. ఉత్తమమైన విలువలు గల మంచి తెలుగు కథలకు తూర్పు దిక్కు ఉత్తరాంధ్ర తెలుగు రచయితలు ఉన్నారని వివరించారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు బలివాడ కాంతారావు గారిని గుర్తు చేసుకున్నారు.

4) శిష్టకరణ కవివర్యులు శ్రీ డబ్బీరు వెంకట రమణమూర్తి (శరత్కవి ) 2024 మే నెల 20 నుండి 26 వరకు అవధాన విద్యా వికాస పరిషత్, భాగ్యనగరం, తెలంగాణ వారి ఆధ్వర్యంలో తృతీయ అవధాన సప్తాహంలో శిక్షణార్థులుగా పాల్గొని 30 కాలాంశాలను సమర్థంగా అభ్యసించినందుకు అభినందనలు. సహస్రావధాని శ్రీ మాడుగుల నాగఫణిశర్మ, డా కే.వీ రమణాచార్య, డా రేవూరి అనంతపద్మనాభరావు వంటి మహామహుల ఆశీర్వాదంతో పద్య విద్యావధాన పండితుల గురుబలంతో గురుకుల వాతావరణంలో ఈ సప్తాహం అద్భుతంగా జరిగింది. కార్యక్షేత్రం: శ్రీరామభద్ర క్షేత్రం తూముకుంట, హైదరాబాద్.










JVC 13/5..

NS 27/5 (upto 4)

# చిత్ర కవితలు

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2024 మే నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*

*అడ్మిన్స్ బృందం, కలం స్నేహితులు కళావేదిక*









## సౌభ్రాతృత్వ పుట - కలం స్నేహితులు

# విశాఖ సాహిత్య చరిత్రలో శేఖరమంత్రి ప్రభాకర్ – లీడర్ పత్రిక వ్యాసం

సామాజిక సమతా స్వరాలు

సహృదయ కవితా గానం శేఖరమంత్రి

లీడర్ పత్రికలో విశాఖ సాహిత్య చరిత్రలో శేఖరమంత్రి ప్రభాకర్ గారి కవిత్వం గురించి, సాహిత్య సేవ గురించి చాలా విపులంగా వివరించిన వ్యాసం. విశాఖ సాహిత్య చరిత్రలో పేరు చిరస్థాయిగా లిఖింపబడియున్న విషయం.

సహృదయ హృదయం మా శేఖరమంత్రి అని ఆదర్శాచార్య శ్రీమాన్ చిత్రకవి ఆత్రేయ ప్రశంసనందుకున్న సుకవిశేఖరుడు శేఖరమంత్రి ప్రభాకరరావు. తన ఇంట్లో తను కూర్చుని రచనావ్యాసంగం సాగించేవాళ్ళు చాలామంది కనిపిస్తారు. కానీ సాహిత్యసేవను సామాజిక బాధ్యతగా భావించి నిరంతరం క్రియాశీలంగా ఆ రంగంలో తలమునకలై ఒక సాహిత్య సంస్థను క్రమశిక్షణతో నిర్వహించడమే కాకుండా తెనుగునాట వందలాది సాహితీవేత్తలతో సాహిత్య సంస్థలతో సంబంధాలు నెరపుతూ విశాఖ సాంస్కృతిక రంగంలో సమున్నత శిఖరంలా భాసిస్తున్న భాసిస్తున్న ప్రభాకరుడు శేఖరమంత్రి.


లీడర్
అధ్యాయం-4
గత సంచిక తరువాయి
విశాఖ సాహిత్య చరిత్ర
సామాజిక సమతా స్వరాలు

ఓ కవీ యువకవీ ఎందుకీ వసంతాలు వినోదాలు విహారాలు అని ప్రణయ కవిత్వం రాస్తున్న నాటి కవుల్ని ఆకలితో అలమటిస్తున్న పేదలపై దృష్టి సారించమని తొలికవితలోనే ఉద్బోధించిన సామాజిక చింతనాపరుడు శేఖరమంత్రి సాహిత్య సహజీవన ప్రాయం నాలుగు దశాబ్దాల పైమాటే.

1947 అక్టోబర్ 6 న తునిలో నరసింహమూర్తి , శుభావతి దంపతులకు జన్మించిన వీరు విశాఖపట్నం బి.హెచ్.పి.వి లో డిప్యూటీ మేనేజర్, క్వాలిటీ కంట్రోల్ గా ఉద్యోగ విరమణ చేశారు. తరిణీలత వీరి ధర్మపత్ని.

చిత్రకవి ఆత్రేయ స్థాపించిన సహృదయ సాహితి కి సుదీర్ఘకాలం కార్యదర్శిగా ప్రస్తుతం అధ్యక్షుడుగా సాహిత్య సారథ్యంలో తన సామర్థ్యాన్ని ఋజువుచేసుకున్నారు. శ్రీ ప్రభాకర్ ఇప్పటివరకు 4 కవితా సంపుటాలు ప్రచురించారు. కాంతి కపోతాలు, క్రాంతి కిరణాలు, శ్రీసాయి పదపుష్పాలు, ప్రభాకిరణాలు. ప్రభాకిరణాలు రెండోభాగం కిరణకిమ్మీరం పేరుతో త్వరలో వెలుగులోకి రానుంది. ప్రభాకర్ వచన కవిత్వంలో మినీ కవితలు, హైకూలు, నానీలు ఉన్నాయి.

తొలి కవితా సంపుటి కాంతి కపోతాలు కు డా. సి. నారాయణరెడ్డి అభినందనలు అందజేయగా ప్రముఖ విమర్శకులు డా. అద్దేపల్లి విమర్శనాత్మక సమీక్ష చేశారు. ద్వానా శాస్త్రి సామాజిక తపన గల కవిగా శేఖరమంత్రిని సంభావించారు. అల్పాక్షరాల్లో అనల్పార్థ రచన వీరి కవితల్లో చూడగలం. ఒక చెణుకు, ఒక వక్రోక్తి, ఒక వ్యంగ్యోక్తి ప్రతి కవితలో పలకరిస్తాయి.

మచ్చుకి కొన్ని వాక్యాలు:

మహిళా ఛైర్ పర్సన్ ఛైరు భర్తది పెర్సన్ భార్యే – మరి రాజకీయ వాస్తవికత.

త్యాగం చేసిన వారినే త్యాగం చేస్తున్నారు – వృద్ధాశ్రమాలకు గొప్ప సామాజిక వ్యంగ్యం.

వర్షమొచ్చి ఎన్నో అద్దాలను వదలి వెళ్ళింది వృక్షభామల వయ్యారాలకై – నీటి చెలమలు భావుకతతో ప్రకృతి చిత్రణ.

రూపం ఏదైనా సామాజిక స్వరాన్నే పలికించారు. సమాజంలోని భిన్న పార్శ్వాలనూ కవిత్వీకరించిన క్రాంతికిరణాలకు మంగళాశాసనం పలికిన ఆధ్యాత్మిక వేత్త ఆత్రేయ మహోదయులు శేఖరమంత్రి సాత్త్విక హృదయ స్పందనలు రసనిష్యందంగా ఉత్తేజకరంగా ఉన్నాయన్నారు. చెట్టుతల్లి ఆర్ద్రమైన కవిత. అమ్మ ప్రేమలానే చెట్టు కూడా మనిషికి ప్రేమ పంచుతుందని చెప్పడం చక్కని ఆలోచన. మానవత్వపు మంచి గంధం లోకమంతా పరిమళించాలని కాంక్షించిన కవి సహృదయం దర్శించవచ్చు.

టి.వి ని కాలం మింగిన రాక్షసుడిగా చిత్రిస్తూ దాని వల్ల పొందే వినోదం కన్నా కోల్పోయే అనుభూతులు, విజ్ఞానమే అధికమన్న సత్యాన్ని కవి అందంగా ప్రకటించారు. లోకానుశీలనంతో పాటు కవి గుండె చప్పుళ్ళు వారి కవిత్వంలో వినగలం. దివంగతులైన మహాపురుషులకు నివాళిగా తన హృదయార్ద్రతను నివేదించుకున్న స్మృతి కవితలు రాసారు.

శేఖరమంత్రిగారి "ప్రభాకిరణాలు" ఒక ప్రయోగం. కవి తానే చెప్పినట్టు ఆ కిరణాలు సూక్తులవంటివి. మానవ జీవిత సత్యాలు. గురువుల ఉపదేశాలు, మహా కవుల కవనం లోని ఆణిముత్యాలు, తన స్వీయ భావ ప్రసరణం, వెరసి ఈ కిరణాలు ప్రసరించాయి. ప్రతి రోజు వ్యాట్సాప్ బృందంలో విలువడే వీటిని చదివిన సాహితీ మిత్రుల కోరిక మేరకు 1000 కిరణాలను ప్రకాశింప జేశారు. అనంత వైవిధ్యంతో నిండిన భావ పరంపర చలం మ్యూజింగ్స్, లత ఊహా గానంలతో పోల్చలేకపోయినా ఆ బాటలో తనదైన ఆలోచనాత్మక ప్రస్థానం గా భావించడం ఉచితమే. ఆ పుస్తకాన్ని విశ్వ శ్రేయోదాయక మైన సాంస్కృతిక కర దీపిక గా శ్రీ సిద్ధే శ్వరా నంద భారతీ మహా స్వామి వారు ఆశీర్వాదం అందించగా మరో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డా. చిలకపాటి విజయ రాఘవాచార్యులు తమ అభిప్రాయం చెబుతూ "పద కాఠిన్యం లేదు. భావప్రసార క్లిష్టత లేదు స్వానుభవాల కూ ప్రాపంచిక విషయాలకు దూరంగా జరిగిందీ లేదు. ఇవి పదాల మూటలు, భావాల తోటలు, ఆలోచన ల ఆటలు" అనడం కవిగారి ప్రయత్న సార్థక్యాన్ని వెల్లడి చేస్తుంది. ఇందులోని సూక్తులు కేవలం సుభాషితాలుగా ఉండవని కవితామయంగా ఆధునిక కావ్య రచనే చితంగా తీర్చి దిద్దారనీ ఆచార్య వేదుల వారి పరితోషం. ఆంగ్ల విదుషీమణి ప్రేమానంద కుమార్ సహృదయ సహోదరిగా శేఖరమంత్రిని అభినందించారు. ఈ భావ సమాహారాన్ని కిరణ కిమ్మీరంగా ఆచార్య మలయ వాసిని అభివర్ణిస్తే, ఈ కిరణాల ప్రసార ద్వితీయ దశకు ఆ పేరును నిర్ణయించారు ప్రభాకర్.

సత్య సాయి బాబా వారి భక్తులుగా శ్రీ సాయి పద పుష్పాలు పేరుతో గాన యోగ్యమైన గీతాలు వెలువరించగా ప్రభాసాంబ సాహితీ పీఠం పక్షాన ఆచార్య జీ.వీ.ఎస్.ఎల్ నరసింహ రాజు ముద్రించారు.

ఇటీవల పద్య రచనలోనూ కృషి సాగిస్తున్న శేఖరమంత్రి అరబిందో సొసైటీ, హనుమకొండ వారి పద్య కవిత సంపుటికి 5 తేటగీతులు సమర్పించారు.

వివిధ సాంస్కృతిక ఆధ్యాత్మిక సామాజిక సంస్థలతో విశేషమైన అనుబంధం గల శేఖలమంత్రిని ప్రభుత్వ శాఖలు సాహిత్య సాంస్కృతిక సంస్థలు సత్కరించాయి.

# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | అనూష సరోజ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి.షణ్ముఖ రావు పట్నాయక్ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 26-Apr-1997 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5' |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | ఇందు |
| ఇంటిపేరు | బొర్రా |
| తండ్రి పేరు | బి.నాగేశ్వరరావు |
| గోత్రం | కాశీ |
| పుట్టిన తేది | 24-Aug-1990 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | సత్య వాణి |
| ఇంటిపేరు | ముత్యాల |
| తండ్రి పేరు | ఎం.శ్రీవాసరావు |
| గోత్రం | నాగేంద్ర |
| పుట్టిన తేది | 23-Dec-1996 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | GRADUATE |
| ప్రాధాన్యత | 2వ వివాహం |



| | |
|---|---|
| పేరు | శ్రీకాంత్ |
| ఇంటిపేరు | మేడపల్లి |
| తండ్రి పేరు | దివంగత ఎం.మురళీకృష్ణ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 1-Mar-1998 |
| నక్షత్రం | రేవతి |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రభుత్వం సేవ APPTD (APSRTC) |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | HSC / INTER |
| ప్రాధాన్యత | ఇంటర్ పైన, పాన్-ఇండియా; |

| | |
|---|---|
| పేరు | వినయ్ కుమార్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | డి.షణ్ముఖ రావు పట్నాయక్ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 1-Sep-1994 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 7" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | ధర్మతేజ |
| ఇంటిపేరు | ఉద్ధండరావు |
| తండ్రి పేరు | యు..నాగేశ్వరావు |
| గోత్రం | ఆంగిరస |
| పుట్టిన తేది | 27-Apr-1995 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 6' |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | వాషింగ్టన్, USA |
| విద్యార్హత | MS |
| ప్రాధాన్యత | BTECH పైన, 5'.4", స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | అనూప్ పట్నాయక్ |
| ఇంటిపేరు | కొట్టిస |
| తండ్రి పేరు | దివంగత కె.భువనేశ్వర్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 4-Sep-1992 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ESK TECH |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | డిగ్రీ+, ఉద్యోగం, 5"4'కు తక్కువ, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | వెంకట హరీష్ |
| ఇంటిపేరు | బిప్రా |
| తండ్రి పేరు | బి.వి.భుజంగరావు |
| గోత్రం | నాగేశ్వరావు |
| పుట్టిన తేది | 18-Aug-1991 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి TCS |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | BTECH, పాన్-ఇండియా |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# శిష్టకరణ ఉద్యోగార్థులు

ఈ పేజీ శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ వారి సౌజన్యంతో.

ఈ పేజీలో కొత్త ఉద్యోగ అవకాశాల కోసం చూస్తున్న శిష్టకరణం అభ్యర్థుల సంక్షిప్త ప్రొఫైల్స్ ఇవ్వడం జరిగింది. శిష్టకరణ పారిశ్రామికవేత్తలు, ప్రభావవంతమైన స్థానాల్లో ఉన్నవారు, లేదా పరిశ్రమలో సహాయం చేయగల పరిచయస్తులు ఉన్నవారు సాధ్యమైనంత వరకు ఉపాధి అవకాశాలున్నచోట మన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోవాలని మేము అభ్యర్థిస్తున్నాము.

| | | | |
|---|---|---|---|
| Harika Palavalasa Id: 1<br>B. Tech., Electrical, 2023<br>Fresher with Python and office tools skills | Sriharsha Munagavalasa Id: 3<br>B. Sc., Computer Sc, 2019<br>Networking, lan connection,internet troubleshooting,system troubleshooting, | Naveen Kumar Gadagamma Id: 4<br>B. Com., Commerce, 2020<br>Fresher with commerce background | Jeeshitha V Id: 5<br>B. Tech., CSE, 2023<br>C, Java,Python,JS,HTML,CSS, Database management , MySQL., AI, Web |
| Srilekha Behara Id: 6<br>MBA , Finance<br>SAP Security & GRC; System Operator 8 months | Ramya Gara Id: 7<br>B. Tech., CSE, 2022<br>Fresher with SQL, DataBase, Developer | Swaranalatha P Id: 9<br>B. Com., MBA, HR, 1999<br>As teacher 10 yrs. PGD Biz Mgt, PGDCA | Harshavardhan Patnaik Uriti Id: 10<br>B. Tech., ECE, 2023<br>Fresher with C, Basics of Java Skills |
| Srinivas Kottakki Id: 11<br>M.A., M.A<br>Marketing Manager 8 years, PG Certificate in Mgt 1yr | Chandana Rani Regulavalasa Id: 12<br>B. Tech., ECE, 2023<br>SAP MM Associate Consultant and Business Process and Integration of MM | Swetha Lakshmi Nagumantri Id: 13<br>B. Tech., CSE, 2023<br>JavaScript, HTML5, CSS3., SQL, OPPS | Dinesh Kumar Patnaik D Id: 14<br>MBA, 2021<br>Senior process trainer for new hires |
| Bhuvana Shanmukha Anajali K Id: 17<br>B. Tech., CSE, 2024<br>Student | Promod Patnaik Id: 19<br>B. Com., MBA, 2019<br>Dispatch/Inventory Ops., Executive in Outbound department in FLIPKART | Anuradha Ramadugu Id: 21<br>Graduate, 2005<br>14 years exp. in extensive Branch Banking, strategic thinker & team builder. | Baggam Pavan Kumar Id: 22<br>Diploma , Mechanical, 2012<br>5 years in Safety, Adv. Dip. In Fire & Safety. Worked POWER MECH, 2x660 mw |
| Prasanna Teja K Id: 24<br>B. Sc., Computer Sc, 2019<br>4 years as Mee Seva Computer Operator | Ramana Murthy Karakavalasa Id: 25<br>B. Com., 1994<br>Marketing ; 20 years is Vizag Steel Plant | NagaGayathri Dadhi Rao Id: 26<br>B. Com., 2014<br>1 year - Voice Process; 6+ years previously in Banking and Operations. | Swathi Ananthapatnaikuni Id: 27<br>MCA, MCA., 2014<br>Exp. In backend Java; Software design & dev; Java Web dev. using JSP and Servlets |
| Prataparao Srinivasa Bhargav Id: 28<br>B. Tech., IT, 2021<br>Exp. in Machine Learning (Textract) at AWS; HTML, CSS, BOOTSTRAP | Venkata Siva Balaji Itika Id: 29<br>MCA, MCA., 2022<br>Well conversant with C, C++, C#, Java and Python | Tarun Kumar Ponnada Id: 30<br>B. Tech., CSE, 2017<br>2 yrs in SW Dev; Informatica Power Center 10.5, Wins Cp, Putty, JIIRA, Citrix | Kuppili Sai Adithya Id: 32<br>B. Sc., MPC, 2014<br>5.7 yrs (IT, Telecom, Bank), 3 years in Analysis and Telecom billing operations. |
| Sairaaj Patro Y Id: 33<br>B. Tech., ECE, 2023<br>Python, C++ ,SQL , Express.js, MongoDB, REST APIs , MySQL, Matlab | Deepak Kumar Id: 34<br>B. Tech., CSE, 2023<br>Data Analytics, Data Visualization, MS-SQL, MS-Power BI,Tableau,Python; | Panchali Akshaya Patnaik Id: 35<br>B. Tech., ECE, 2024<br>In B. Tech final year ith AWS AI-ML Virtual Internship | Prasanthi Raghupatruni Id: 36<br>B. Tech., ECE, 2022<br>Data science using Python; Big Data, Data Analytics concepts, R- programming. |
| Cherukuwada Poojitha Rani Id: 37<br>B. Tech., Civil, 2023<br>C language and AUTO CAD | Cherukuwada Geetha Bhargavi Id: 38<br>B. Tech., Mechanical, 2022<br>CATIA in ANUCET in association with APSSDC, SQL, Python | Bharat Kumar Kagapu Id: 39<br>B. Sc., B. Sc<br>12+years experience in the business management and having proven success | Gunuru Satya Venkata Vinay Id: 40<br>B. Sc., MPC, 2022<br>Fresher with Chemistry Background |
| Vappangi Umesh Jayachand Id: 41<br>B. Tech., Mechanical, 2023<br>CATIA V5,AutoCAD,Solid Works,Autodesk Fusion 360, Nx CAD, Cero, ANSYS, CNC | Murali Krishna S Id: 42<br>B. Com.<br>12 yrs insurance, banking, SBI Life; Role : Operations Senior Associate | Nagumantri L Narasimha Murthy Id: 43<br>MCA, MCA., 2014<br>Java (J2EE), 1.8 yrs exp. in SAP Hybris implementing E-Commerce application. | Sreelakshmi Uriti Id: 44<br>B. Tech., EEE, 2018<br>C#.Net,Web Technologies: ASP.Net, ASP.NET MVC; Microsoft SQL Server |
| K Sangeeta Patnaik Id: 45<br>Intermediate, MPC, 2013<br>MS-Word | Lavanya Naupada Id: 46<br>B. Tech., IT, 2023<br>SOC cyber attacks and tools | Kasimahanty Sruti Id: 47<br>B. Com., MBA, HR, 2023<br>Fresher 2023 passout | Soma Harish Id: 48<br>B. Sc., MBA, MBA, 2021<br>Hands on knowledge of UI Tools HTML-4 & 5, CSS-2 &3, Javascript, JQuery, AJAX, |
| B Jai Kishore Id: 49<br>B. Tech., IT, 2024<br>C, HTML, CSS, Python, Java(Basics) | Beram Onija Sri Durga Shravani Id: 50<br>B. Tech., IT, 202<br>Java,C Programming,C++ Programming,HTML | Baggam Id: 51<br>B. Tech., ECE, 2023<br>Basics in C, Python, HTML,Salesforce Admin and Manual Testing. | Durga Prasad Palivela Id: 52<br>MCA, MCA., 2003<br>12+Yrs. Exp in Testing, incl. 10+ years in manual testing Client/Server & Web Apps. |
| B Sai Sampath Id: 53<br>B. Tech., CSE, 2022<br>Certified in core java/J2ee & Oracle database (Sql,PLsql) | Dinesh Pedapenki Id: 55<br>B. Tech., ECE, 2023<br>Languages : C++, Python, Java Web Languages: HTML, CSS Database : | Vijaya Bhargavi Khandavalli Id: 56<br>MCA, MCA., 2023<br>Python with DSA, HTML&CSS, JavaScript, Angularjs, SQL | Karakavalasa Apoorva Sai Id: 57<br>B. Sc., CSE, 2023<br>Knowledge in Power BI and statistics and SQL |
| Manasa Rupamani Y Id: 58<br>B. Tech., ECE, 2015<br>3.5 yrs as "Jr. Engineer" Skills : C programming, Embedded C,M S Office | Valliswari Behara Id: 59<br>B. Sc., MPC, 2022<br>Core Java, OOPS, SQL, Python, JavaSript, HTML5, CSS3 | Yeswanth Kumar Id: 60<br>B. Sc., Chemistry, 2022<br>Internship on production operations; MS-Word, Excel, PowerPoint | Sujit Kumar Patnaik Id: 61<br>MBA, HR & Finance, 0<br>Internship on Employee Trg & Dev. Presently Asst. Officer (P&A) AT Venko |

ఉద్యోగ ప్రదాతలు ఇక్కడ సంప్రదించవచ్చు: srinivaskasimahanthi@gmail.com లేదా 99594 73187

అభ్యర్థులు బయోడేటాను ఇక్కడ ఈమెయిల్ చేయవచ్చు: swajobmela@gmail.com.

# ప్రతిభాస్థలి

## శ్రీమతి జ్యోత్స్న చే కళాత్మకంగా తిరిగి ఉపయోగించి, పునర్నిర్మించిన వస్తువులు



మచిలీపట్నం (బందరు) కు చెందిన శ్రీమతి జ్యోత్స్న 74 సంవత్సరాల వయస్సులో కూడా అన్ని అడ్డంకులను అధిగమించి నిరంతరం కళను అన్వేషించడానికి సమయం, శక్తి, అభిరుచి మరియు నిబద్ధత కలిగి ఉన్నారు. ఆమె ఇల్లు ఒక చిన్న మ్యూజియం, ఇక్కడ ఆమె వ్యర్థాల నుండి ఉత్తమమైనది అనే స్పృహతో ప్రతి బిట్ను అలంకరిస్తారు. ఆమె వివిధ వస్తువులను పునర్వినియోగం చేసి, రీసైకిల్ చేసి, పునర్నిర్మిస్తారు మరియు వాటిని వినూత్నంగా ఉంచుతారు. నందివాడ కుటుంబానికి చెందిన ఆమె డాక్టర్ క్రోవిడి వరప్రసాదరావు సతీమణి. ఆవిడా సృజనలను పంచుకోవడం లేఖకు ఎంతో ఆనందదాయకం.





1. సోఫా మూలలో బీర పీచుతో చేసిన ఫ్లోర్ బేస్డ్ ఫ్లవర్ డెకరేషన్.
2. 2. పూల కుండీల్లో పూలతో రూపొందించిన గ్లాస్ కార్నర్







3. ఎండిన రావి ఆకులపై పెయింట్ 4. వాల్ హ్యాంగింగ్ ప్లాంట్ హోల్డర్లుగా పాత టైర్ల తిరిగి ఉపయోగం; 5. వేలాడుతున్న కుండీలు మరియు తీగల కొరకు ఉపయోగించిన విరిగిన నిచ్చెన







6. & 7. వివిధ రూపాల్లోని రాళ్లు గుంపులుగా ఏర్పరిచి ఒక థీమ్.; 8. చేట పై పెయింట్













9. ఎండిన కొబ్బరి ఆకుపై పెయింట్; 10. ఎత్తుపీట (ఆసనము) టాప్ గా డ్రై ఫ్రూట్స్ బాక్స్ మూత ; 11. డ్రై ఫ్రూట్ బాక్స్ బేస్ ను ప్లేట్ గా తిరిగి ఉపయోగించి, అలాగే వాడేసిన సెల్లోటేప్ లను పెన్సిల్ స్టాండ్ లుగా ఉపయోగించి, పని చేసే విధానం ; 12. సిమెంట్ కుండపై అతికించిన చిన్న చిన్న రాళ్లు ; 14. ఉపయోగించని ఎయిర్ కూలర్ల మూల పైన్ పువ్వులు, ఎండిన బీరకాయ పీచు మొదలైన వాటితో కప్పి అలంకరణ.

# ఆరోగ్యమస్తు

## ఊపిరికి ఉరి – ఊపిరితిత్తుల క్యాన్సర్ పై అవగాహన – డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

ప్రపంచములో క్యాన్సర్ మరణాల్లో మూడోవంతు మరణాలు ఊపిరితిత్తుల కేన్సర్ వల్లే సంభవిస్తున్నాయి. ప్రపంచ దేశాలతో పోటీపడుతూ అభివృద్ధి పథంలో వ్యవహరిస్తున్న భారతదేశానికి ఈ క్యాన్సర్ సమస్య వేధిస్తుంది. శ్వాస మనకు జీవనాధారము. అది లేకపోతే జీవితం లేదు. ప్రాణవాయువు ఆలస్యమైతే ఉక్కిరి బిక్కిరి అవుతాము. ఇందులో ఊపిరితిత్తుల ప్రాధాన్యత చాలా ఉంది.

కీలకమైన ఊపిరితిత్తులకు ఊపిరితిత్తుల కేన్సర్ రూపంలో పెను ప్రమాదం పొంచి ఉంది. రోజురోజుకు కాలుష్యము, పొగతాగే వారి సంఖ్య పెరగడం వలన ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలు పెరుగుతున్నాయి.

మన దేశంలో రొమ్ము క్యాన్సర్ తర్వాత స్థానము ఊపిరితిత్తుల క్యాన్సర్. ఊపిరితిత్తుల్లో లోని కణాలు విపరీతంగా పెరగడం వలన ఈ లంగ్ క్యాన్సర్ వస్తుంది, ఇది ఊపిరితిత్తులకే కాక చుట్టూ ఉన్న అవయవాలు కూడా వ్యాపించును. స్త్రీల కంటే పురుషుల్లో ఎక్కువ ఈ వ్యాధివస్తుంది. లక్షణాలు తెలియక చాలా మంది టి.బి అనే పొరపాటు పడే అవకాశం ఉంది.

కారణాలు ఏమనగా - పొగాకు దాని ఉత్పత్తులు 70 నుండి 80 శాతం వరకు కారణము, అలాగే ఆస్బెస్టాస్ యురేనియం ఆర్సెనిక్ వంటి కారణాల వలన, ముఖ్యంగా గనుల్లో పనిచేసే వారికి, పొగ తాగేవారికి, పరిశ్రమల కాలుష్యం మరియు వాతావరణ కాలుష్యం, పాసివ్ స్మోకింగ్ వలన అనగా ధూమ పానము ప్రత్యక్షంగా చేయకపోయినా మరొక మార్గంలో ఆ పొగ పిలిచి నందు వలన వచ్చును. క్యాన్సర్ కుటుంబ చరిత్ర ఉంటే కుటుంబంలో ఎవరికైనా ఇది వచ్చే అవకాశం ఎక్కువ,

లక్షణాలు ఏమనగా - ఎడతెరిపి లేని వచ్చు దగ్గు, దగ్గు లో రక్తము, తెమడ ఉంటుంది. చాతిలో నొప్పి తలనొప్పి, వాంతులు, క్రమంగా బరువు తగ్గుట, ఎముకలు కండరాలు నొప్పులు, తీవ్ర అలసట, మాట్లాడడం లో మార్పులు వచ్చుట.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా - కళ్లె పరీక్ష, ఛాతి ఎక్స్రే మరియు సి.టి స్కాన్ బ్రోనోచోస్కోపీ పెట్ సి టి, కంప్లీట్ బ్లడ్ కౌంట్ టెస్ట్, ఈ.ఎస్.ఆర్ టెస్ట్, కొన్ని ప్రత్యేక రక్త పరీక్షలు, బయాప్సీ పరీక్ష.

నివారణ - పొగాకు దాని ఉత్పత్తులకు పూర్తిగా మానివేయాలి, జీవనశైలి మార్పులు చేసుకోవాలి, పొగతాగే వారి పక్కన ఉండరాదు, వాహన కాలుష్యం మరియు పరిశ్రమల కాలుష్యానికి దూరంగా ఉండాలి, దుమ్ము ధూళికి దూరంగా ఉండాలి, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలి, మంచి పోషకాహారం తీసుకోవాలి, వ్యాయామం చేయాలి.



చికిత్స ఏమనగా - ప్రారంభంలో గుర్తిస్తే ఈ వ్యాధిని నివారించడం చాలా సులభము. ఇందులో ఆ మొదట ప్రారంభంలో గుర్తిస్తే ఆపరేషన్ చేస్తారు రేడియోథెరపీ, కిమో థెరపీ, ఈ లంగ్ క్యాన్సర్ ఒక నిశ్శబ్ద శత్రువు లేదా సైలెంట్ కిల్లర్, టార్గెటెడ్ థెరపీ, ఏది ఏమి అయినప్పటికీ ప్రారంభం నుండే గుర్తిస్తే ఇది ప్రాణాంతకమైన అవ్వదు.

ప్రతి వ్యక్తికి కనీసం అవగాహన కొరకు ప్రతి సంవత్సరము ఈ ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినము నిర్వహిస్తున్నారు. అందులో భాగంగాa సమాజ హితమై ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ విశాఖ సామాజిక ప్రజా వైద్యులు - కుప్పిలి సురేష్ బాబు ఊపిరి తిత్తుల క్యాన్సర్ వచ్చే కారణాలు లక్షణాలు నివారణ చికిత్స పై పూర్తి అవగాహన కలిగించారు.

# భువన కరణం

## కారణజన్ముడు – కీ.శే. బెహరా కళ్యాణ్ రామ్ – విశాఖపట్నం



శిష్టకరణాలలో కారణజన్ములు అతికొద్దిమందే ఉన్నారు. అలాంటివారిలో ఒకరు కీ.శే బెహరా కళ్యాణ్ రామ్ గారు. వీరు విశాఖపట్నం వాస్తవ్యులు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆడిట్ శాఖలో జిల్లా ఆడిట్ ఆఫీసరుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. వీరి తల్లిదండ్రులు కీ.శే శ్రీమతి రంగనాయకమ్మ గారు మరియు కీ.శే శ్రీ బెహరా జగన్నాధస్వామిగారు. వీరు 10-05-1940 తేదీన జన్మించారు. విజయనగరం జిల్లా జామి లోని బోర్డు హైస్కూలులో యస్.యస్.యల్.సి చదువుకున్నారు. తరవాత విశాఖపట్నంలోని ప్రముఖ కళాశాల మెసర్స్ ఏ.వి.యన్ కాలేజీలో పి.యు.సి చదువుకున్నారు. వీరు స్టేట్ ఆడిట్ డిపార్టుమెంటులో 12-03-1962 నుండి 31-05-1998 వరకు పనిచేశారు. 58 సంవత్సరాలకు అప్పటి రూల్స్ ప్రకారం పదవీవిరమణ చేశారు.

వీరు 1969 సంవత్సరం నుండి శిష్టకరణ సంఘాలలో చురుకైన పాత్ర వహించారు. అప్పటి విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం వ్యవస్థాపక సభ్యులైన కీ.శే డా. యమ్.వి నరసింగరావుగారు మరియు కీ.శే కె.ఆర్ పాఠక్ గారి ప్రోత్సాహం మేరకు సంఘాలలోకి ప్రవేశించి నిరాటంకంగా సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం మరియు అఖిల భారత శిష్టకరణ సంఘాల కార్యవర్గ సభ్యులుగా సేవలందించారు. శిష్టకరణాలకు బిసి-డి సాధన ఉద్యమంలో పాల్గొని ప్రముఖ నాయకులతోపాటు విజయం సాధించారు. వివిధ కమిషన్ల ముందు హాజరయినారు. 2008 సంవత్సరంవరకు జరిగిన జస్టిస్ పుట్టుస్వామి కమిషన్, జస్టిస్ దాళ్వా సుబ్రహ్మణ్యం కమిషన్ లు మరియు పబ్లిక్ హియరింగులు, సర్వేలలో చురుకుగా పాల్గొన్నారు. చివరికి 2009 లో శిష్టకరణాలను బిసి-డి లో చేర్చడం జరిగింది.

వీరు అల్లిపురం శిష్టకరణం కమ్యూనిటీ హాల్ నిర్మాణ కమిటీలో అసోసియేట్ ప్రెసిడెంట్ గా పనిచేసి టీమ్ సభ్యులతో నిర్మాణాన్ని జయప్రదంగా చేపట్టారు. వీరి అబ్బాయి పేరుతో రూ 5000 విరాళంగా కూడా దీనికోసం అందించిన శిష్టకరణ శ్రేయోభిలాషి కళ్యాణ్ రామ్ గారు.

అలాగే ఆలిండియా శిష్టకరణ సంఘం లో ట్రెజరరుగా 2000-2006 సం.లలో సేవలందించారు. తదుపరి వర్కింగ్ ప్రెసిడెంట్ గానూ పదవి నిర్వహించారు.

కీ.శే. కళ్యాణ్ రామ్ గారు నేను విజయవాడ లో ఇండియన్ బ్యాంకులో పనిచేస్తున్న సమయంలో విజయవాడ విచ్చేసి అక్కడున్న 200 మంది శిష్టకరణ కుటుంబాల కోసం శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారి నాయకత్వంలో నా ఆధ్వర్యంలో ది కృష్ణా జిల్లా శిష్టకరణం సంఘం మరలా పునరుద్ధరించడంలో సలహాలు, సూచనలిచ్చి ఎంతో సహాయపడ్డారు. ఆ సంఘానికి సలహాలిచ్చి ఎన్నో మహాసభలు, బిసి విజయోత్సవసభలు, సేవాకార్యక్రమాలు చేయడానికి తోడ్పడ్డారు. ఇప్పటికి ఆ సంఘం నాయకులు కళ్యాణ్ రామ్ గారిని మరిచిపోరు.

కారణజన్ములనడానికి కారణం ఏమిటంటే, వీరు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, కొన్ని వందల పేజీల సమాచారాన్ని సేకరించి శిష్టకరణ బంధుశ్రేయోభిలాషి అనే బృహద్గంధాన్ని అచ్చొత్తించారు. అఖిలభారత శిష్టకరణ సంఘం 90వ వార్షికోత్సవం సందర్భంగా (1920-2010) ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. 1930 సం.లో బరంపురం నుండి బంధుసేవ అనే పుస్తకాన్ని ప్రచురించిన మన శిష్టకరణ పూర్వీకులను స్ఫూర్తిగ తీసుకుని ఈ గ్రంధ రచనకు ఉపక్రమించి 2010 లో పూర్తి చేయగలిగారు. అలా మంచి సమాచారం నిక్షిప్తం చేయడమనేది కారణజన్ములవలననే సాధ్యం. అందుకే కీ.శే బెహరా కళ్యాణ్ రామ్ గారిని కారణజన్ములన్నది. నిజానికి వీరిని కూడా స్ఫూర్తిగా తీసుకుని నిరంతరం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ప్రతిvనెలా మొదటి ఆదివారంనాటికి దేశ విదేశాలలోని శిష్టకరణాల సమాచారంతో శిష్టకరణంలేఖ ను ప్రచురిస్తున్నారు మన లేఖ టీమ్ సభ్యులు.

*- సదాశివుని లక్ష్మణరావు*

*విశాఖపట్నం* , 29-5-2024

మన శిష్టకరణ మహనీయుడు, నిబద్ధత గల నాయకుడు స్వర్గీయ బెహరా కళ్యాణ్ రామ్ గారి కృషితో భారతదేశం అంతటా ఉన్న శిష్టకరణాలు మొదలైన వాటిపై సేకరించిన విస్తారమైన సమాచారం ఈ శిష్టకరణ బంధు శ్రేయోభిలాషి పుస్తకంలో (తెలుగు భాషలో) చేర్చబడింది.



ఈ పుస్తకం యొక్క పరిమిత కాపీలు (A4 పరిమాణం, 338 పేజీలు) అందుబాటులో ఉన్నాయి. ఆ పుస్తకం కాపీ కావాలంటే నాతో మాట్లాడండి (9247783307). ఇది ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన మీ నివాస చిరునామాకు పోస్ట్ ద్వారా పంపబడుతుంది. దయచేసి త్వరపడండి ఎందుకంటే కొన్ని కాపీలు మాత్రమే ఉన్నాయి, వాటిని నేను ఇవ్వగలను. ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ప్రాధాన్యం...

ఇప్పటికే ఈ పుస్తకాన్ని కలిగి ఉన్నవారు ప్రతిస్పందించవద్దని అభ్యర్ధన. ఇది లేని శిష్టకరణాలు రిఫరెన్స్ పుస్తకంగా ఉంచుకోవడం కోసం.

- సదాశివుని లక్ష్మణరావు

# మీ మాట!

*"మీ మాట" అనేది పాఠకులు వారి అభిప్రాయాలు, సూచనలు మరియు అటు మన సమాజం నుండిగానీ ఇటు లేఖ నుండి గానీ వారి ఆకాంక్షలను వ్యక్తీకరించడానికి ఒక పేజీ.*

*మీ ఉత్తరము మీకు వీలుని బట్టి ఆంగ్లం, తెలుగు లేదా రెండింటిలోనూ ఉండవచ్చు. మీరు మీ ఉత్తరాన్ని ఈమెయిల్‌కి **lekha@skiv. online** లేదా **WhatsApp 8712715448** లేదా **8074800939** పంపవచ్చు.*

## పాఠకుల ప్రతిస్పందనలు

శుభోదయం.
ఈ నెల లేఖ బాగుంది.
ట్రోఫీ నమూనా కూడా బాగుంది. 'లేఖ' పేరుకీ, శిష్ఠ కరణ కమ్యూనిటీ కి రిలేటెడ్ గా ఉంది.
ధన్యవాదములు.

*- బాసంగి సురేష్*

*******************************************************************************

శిష్టకరణం లేఖ సింబల్, ఈ పక్షి వెంట్రుక.
తొలుత లేఖలను పక్షుల ద్వారానే పంపేవారు.
కనుక ఇదే ఫిక్స్ చేయండి సారూ. పత్రికలో వేసిన మిగతా రెండు షీల్డ్ లు వద్దు

*- కుడుము తిరుమల రావు*

*******************************************************************************

శిష్టకరణం లేఖ చాల బాగుంది.


*- ఎస్.వి. త్రినాథరావు*

*******************************************************************************

ఈ రోజు, ఎస్.కె.ఐ.వి యొక్క డిజిటల్ మాసపత్రిక అయిన లేఖ యొక్క మరొక మాస్టర్ పీస్ సంచిక మాకు అందింది. టైమింగ్, కంటెంట్, కవరేజ్ ఇలా అన్నింటికీ చాలా థాంక్స్. లేఖ వార్షిక అవార్డుల ప్రతిపాదిత డిజైన్ గురించి నేను చదివాను, ఇది అద్భుతంగా ఉంది. ఈ మొత్తం కార్యకలాపాన్ని మన కమ్యూనిటీలో ఒక వినూత్న కార్యక్రమంగా మీ బృందం క్రమబద్ధీకరించడానికి నేను ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. ఎస్.కె.ఐ.వి మరియు లేఖ వరుస సంచికలు ప్రతి నెలా మన వాళ్ళ పరిచయాలు, వివిధ రంగాలలో వారు సాధించిన విజయాలు మొదలైన వాటిని తెలుసుకోవడం ద్వారా మన శిష్టకరణం కమ్యూనిటీని నిరంతర ప్రాతిపదికన నెట్ వర్క్ చేయడానికి దోహదపడుతున్నాయని మీరు గుర్తించే ఉంటారు. సాధ్యమైనంత వరకు, ప్రతి సభ్యుడి పేరు తప్పనిసరిగా వారి ఇంటిపేరుతో ప్రచురించాలని మరియు మొబైల్ నంబర్లను సూచించాలని నేను సూచిస్తున్నాను. ఇది మన కమ్యూనికేషన్లను రెట్టింపు చేయడానికి మరియు సభ్యుల మధ్య బంధాన్ని పెంచడానికి సహాయపడుతుంది.
అభినందనలు, శుభాకాంక్షలు.

*- డా. చౌదరి ప్రసాద్,*
*బెంగళూరు*

*******************************************************************************



ఈ కవర్ పేజీ నేను ఆర్ట్ వర్క్ చేశా.
కానీ ఆ సమాచారం లేదు...

*- కేవీ పట్నాయక్*

ఈ సమాచారం ఇంతకు ముందు మాకు రాలేదు. తప్పిదానికి క్షమాపణలు కోరుతున్నాం.

*- ముఖ్య సంపాదకులు, లేఖ*

# మన సంపదలు

## భిక్ష




*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లక్ష్మీ టెంపుల్ ఫౌండేషన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

బౌద్ధ అభ్యాసకులు భిక్ష కోసం వెళతారు, తద్వారా వారు తమ భౌతిక శరీరానికి అవసరమైన ఆహారం మరియు పోషకాహారంతో మద్దతు ఇస్తారు. ప్రాపంచిక జీవితంలో భిక్షాటన అనేది మంచి పద్ధతి కాదు మరియు జీవించడానికై పని చేసే ఇతరులకు అన్యాయం. ఆధ్యాత్మిక జీవితంలో యాచించడం చెడ్డది కాదు. ఆధ్యాత్మిక జీవితంలో పురోగతిని ఇష్టపడే వ్యక్తి భిక్షాటన అనే ముందస్తు ఆలోచనలకు అతీతంగా వెళ్లాలి. భిక్షాటన అనేది భౌతిక మనుగడకే కాకుండా ఆధ్యాత్మిక ఉన్నతికి కూడా వర్తిస్తుంది. కర్తృత్వభావముతో ఆలోచించకుండా ఉంటే, యాచించడం లేదా ఇవ్వడం అర్థం చేసుకోవడం సులభం అవుతుంది. ఒకరు కర్తృత్వభావముతో లేనప్పుడు అతను లేదా ఆమె తమను తాము ఇచ్చేవారిగా భావించరు, మరియు అతను లేదా ఆమె తమని తాము, భిక్షాటన చేస్తున్న వ్యక్తికి అవసరమైన సహాయాన్ని అందించడానికి, భగవంతుని పనికి కేవలం ఒక సాధనగా మాత్రమే భావిస్తారు.

నిగూఢమైన ఆధ్యాత్మిక జీవితంలో భిక్ష అనేది ఒక ముఖ్యమైన అంశం మరియు దాని లోతైన అర్థం గురించి కొంత ఆలోచించవలసి ఉంటుంది. కర్త లేదా యాజమాన్య భావాన్ని కోల్పోయిన వ్యక్తి, దేనిని తనదిగా భావిస్తాడు? మరియు అతనిది ఏమిటి మరియు ఎవరు ఇస్తున్నారు లేక స్వీకరిస్తున్నారు? ఈ విశాల సృష్టిలో మనకేం చెందుతుంది? కర్త అనే భావం లేనప్పుడు యాచించడం గానీ, దానం చేయడం గానీ ఆత్మలో కేంద్రీకృతమైన జీవిని మార్చవు మరియు కార్యనిర్వాహకత్వం యొక్క అహం ఈ రెండూ (దానము, యాచన) చేస్తున్నప్పుడు తనను కదిలించవు. భిక్షాటన, దానం అనే ద్వంద్వాన్ని అధిగమించినప్పుడు, ఒకరు సంబంధాలు మరియు బాస్ మరియు సబార్డినేట్ వంటి బంధాలకు అతీతంగా ఉంటారు.

ఆచరణలో ద్వైతం మరియు అద్వైతం రెండూ సాధకునిలో కలిసి ఉంటాయి. దానిని గందరగోళంగా పరిగణించాల్సిన అవసరం లేదు. ఆధ్యాత్మిక సాధన దృక్కోణం నుండి ఒక సాధకుడు తాను సాధన ఆచరించడం వల్ల మాత్రమునే ఆధ్యాత్మిక ప్రగతి వచ్చింది అనే భావనని అధిగమించాలి. ప్రతి ప్రగతి ఉన్నత లోకాలనుండి ఇవ్వబడుతుంది. ఒక వ్యక్తి పొందే ఆధ్యాత్మిక పురోగతి పరమాత్మ భిక్ష. భిక్షాటన వినయాన్ని నేర్పుతుంది మరియు నిస్వార్థంగా ఇవ్వడం నిరాసక్తతను నేర్పుతుంది. నిజమైన సాధకుడు, సాధన చేసినప్పటికీ, అతని ఆధ్యాత్మిక పురోగతి కోసం వేడుకుంటాడు, మరియు పురోగతి ఒక భిక్ష అని అర్థం చేసుకోవాలి. కారణానికి అతీతమైన ఆ ఫలాలు సాధన అనే ఒక కారణం మూలముగా రావు.

# ఐక్యవేదిక విశేషాలు




## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community



కో-ఆర్డినేటర్: భరత్ వికాస్ 82976 71717

కో-ఆర్డినేటర్: నరేష్ డి 96405 67625

కో-ఆర్డినేటర్: యజ్ఞ వివేక్ 63018 56878

## ఇతర ఐక్యవేదిక సభ్యులు




## లేఖకు సబ్ స్క్రైబ్ చేయడం ఎలా?

ప్రతి నెలా మొదటి ఆదివారం శిష్టకరణం లేఖను 100కు పైగా శిష్టకరణం వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తున్నాము. మీరు ఇప్పుడు నెలనెలా వచ్చే శిష్టకరణం లేఖ (ఆంగ్లం మరియు తెలుగు) యొక్క మీ వ్యక్తిగత కాపీకి (ప్రస్తుతం ఉచితం) సబ్ స్క్రైబ్ చేయవచ్చు.

1) మీరు ఏ శిష్టకరణం వాట్సప్ గ్రూప్లో మెంబర్ కాకపోతే మీ పర్సనల్ వాట్సప్ నెంబరుకు ప్రతి నెలా లేఖను పంపగలము. ఈ విషయమై సదాశివుని లక్ష్మణరావును 92477 83307 నెంబరులో సంప్రదించవచ్చు.

2) మీకు వాట్సప్ నెంబర్ లేకపోతే మీ పర్సనల్ ఈమెయిల్ కు ప్రతి నెలా లేఖను పంపగలము. ప్రస్తుతం మేము మా వద్ద రిజిస్టర్ చేసుకున్న ముగ్గురు ఇమెయిల్ సబ్స్క్రైబ్లకు పంపుతున్నాము. ఈ విషయమై lekha@skiv.online కు ఇమెయిల్ పంపండి.

ఇదే కాక ప్రతి నెలా శిష్టకరణం ఐక్యవేదిక ఫేస్ బుక్ పేజీ లో మరియు వెబ్ సైట్ ఆర్కైవ్స్ లో కూడా శిష్టకరణం లేఖను పోస్ట్ చేయడం మీరు గమనించవచ్చు.

త్వరలో వస్తోంది...

## లేఖ ఏన్యువల్ అవార్డ్స్



అవార్డు కేటగిరీలు నిశ్చయమయ్యాయి, మూల్యాంకన ప్రక్రియ నిర్వచించబడింది, ట్రోఫీ డిజైన్ ఖరారైనట్టే, బడ్జెట్ల కసరత్తు కూడా పూర్తయింది...
ఈవెంట్ ఎప్పుడు నిర్వహించవచ్చో తెలిపే ప్రాజెక్ట్ ప్లాన్ ను రూపొందించడమే తరువాయి.

వివరాల కోసం వేచి ఉండండి...